www.samajikatelanganadaily.in

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ



Circulated to Hyderabad, Ranga Reddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahbub Nagar, Khammam, Medak, Nizamabad

జాతీయ తెలుగు దినపత్రిక

Published from Hyderabad | సంపుటి: 14 సంచిక: 303 | గురువారం 19-06-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

### 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్

- విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు

హైదరాబాద్,
ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల

-మిగతా 2 లో



## వాసాలమర్రిని కేసీఆర్ గాలికొదిలేశారు

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు
నేడు మంజూరు పత్రాలు :
గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్
మాజీ మంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దత్తత తీసుకున్న వాసాలమర్రి గ్రామాన్ని గాలికొదిలేశారని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. ఆ గ్రామంలోని అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. వారికి గురువారం మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు. కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు వెళ్లేందుకు వీలుగా రోడ్డు విస్తరణ చేయడంతోపాటు దానికి ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసి పేదలకు నిలువ నీడ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు

-మిగతా 2 లో

# బనకచర్లపై గరంగరం

### వాడివేడిగా అఖిలపక్ష ఎంపీల భేటీ

- కేసీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు
- తప్పుపట్టిన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- మీటింగ్ నుంచి వాకౌట్
- కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్న బీజేపీ ఎంపీలు
- గోదావరిపై పెండింగ్ ప్రాజెక్టులు ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్న
- గైర్హాజరైన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు
- చంద్రబాబును ఎలా అడ్డుకోవాలో తెలుసన్న ముఖ్యమంత్రి
- మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

హైదరాబాద్
గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌పై జరిగిన అఖిలపక్ష ఎంపీల సమావేశం వాడివేడిగా జరిగింది. ముఖ్య మంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బనకచర్ల వల్ల రాష్ట్రానికి ఏర్పడే నష్టాన్ని వివ రించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావు హయాం లోనే ఈ ప్రాజెక్ట్‌కు అంకురార్పణ

-మిగతా 2 లో






## మావోలకు మరో ఎదురుదెబ్బ

- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
- మృతుల్లో అరుణ,గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు

రంపచోడవరం
మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతిచెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి

-మిగతా 2 లో



## రైతు భరోసా పై మాట్లాడే అర్హత లేదు

- బీఆర్ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్
- వరుసగా నాలుగోరోజు రైతు ఖాతాల్లో నగదు జమ

హైదరాబాద్
రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. కానీ తాము ప్రకటించిన మేరకు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తుమ్మల అన్నారు. రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం

-మిగతా 2 లో



## ఇజ్రాయిల్ మూల్యం చెల్లించుకోక తప్పదు

- ట్రంప్ మితిమీరితే ఆయనకు ఇదే గతి
- విడియో సందేశంలో హెచ్చరించిన ఖొమేనీ

టెహ్రాన్
తమపై దాడి చేసి ఇజ్రాయెల్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ హెచ్చరించింది. దాడి చేయడం ద్వారా ఇజ్రాయిల్ భారీ తప్పిదం చేసిందని, అందుకు శిక్ష తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల వేళ వీడియో సందేశం విడుదల చేసిన ఆయన.. ఇరాన్ లొంగిపోదనే విషయాన్ని

-మిగతా 2 లో

## ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. గత అనుభవాల దృష్ట్యా వర్షాకాలంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా హెడ్ క్వార్టర్‌లో అందుబాటులో ఉంటూ క్షేత్ర స్థాయిలో రోజువారీ పర్యవేక్షణ చేయాలని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో చీఫ్ ఇంజనీర్లు, జిల్లాల్లో సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి

-మిగతా 2 లో

## ఊరికో బస్సు..
# ఇంటికో దీపం

### నినాదంతో మా ప్రభుత్వం ముందుకు పోతోంది

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలకు ఆర్థిక శాఖ రూ.6,210 కోట్లు చెల్లింపు
- ఆర్టీసీని లాభాల బాట పట్టించాం : మధిర బస్టాండ్ శంకుస్థాపన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




మధిర
"ఊరికో బస్సు, ఇంటికో దీపం.." నినాదంతో ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి కాలం నుంచి ఇప్పటి ప్రజాప్రభుత్వ పాలన వరకు రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా మధిరలో రూ.10 కోట్లతో నిర్మించనున్న కొత్త బస్టాండ్ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం 10 కొత్త బస్సులను ప్రారంభించారు. ముందుగా బోనకల్ మండలం జానకీపురం సబ్ స్టేషన్‌లో ఆర్‌టీఎఫ్ఎంఎస్, ఎఫ్‌పీఐ వ్యవస్థలను ప్రారంభిం చారు. అనంతరం మధిరలో ఏర్పాటు చేసిన సభలో భట్టి మాట్లాడారు. ఊరికో బస్సు నినాదంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, ఇంటికో దీపం పేరుతో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి

-మిగతా 2 లో

# బనకచర్లపై గరంగరం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందన్నారు. ఈ వివాదానికి బీఆర్ఎస్‌పార్టీనే కారణమంటూ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడికి కేంద్రంలో పలుకుబడి ఉన్నా, దాన్ని ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమ ప్రాజెక్ట్‌పై మాట్లాడతామని చెప్పి, రాజకీయ ప్రసంగం చేయడం ఏంటని ప్రశ్నిం చారు. ప్రాజెక్ట్ నిర్మాణం, ప్రభుత్వం చేపట్టాలను కుంటున్న చర్యల వరకే పరిమితం అయితే బాగుం టుందని సూచించారు. తమ నాయకుడు కేసీఆర్ పై ఆరోపణలు, నిందలు వేసి నందుకు నిరసనగా సమావేశం నుంచి వాకౌట్ చేస్తు న్నట్టు ప్రకటించి బయటకు వెళ్లిపోయారు. బీజేపీ తరపున ఆపార్టీ ఎంపీలు డీకే ఆరుణ, రఘునందన రావు హాజర య్యారు. రాష్ట్రానికి నష్టం జరిగితే ఊరుకోబోమనీ, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. గోదావరిపై పెండింగ్ ప్రాజెక్టుల్ని సకాలంలో ఎందుకు పూర్తిచేయలేకపోయారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీటింగ్‌కు కాం గ్రెస్ ఎంపీలతో పాటు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజరు లను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. అయితే వారిరువురూ గైర్హాజరయ్యారు.

**కేసీఆరే కారణం : సీఎం**

సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సచివాల యంలో విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే గోదావరి –బనకచర్లకు అంకురార్పణ జరిగిందన్నారు. 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయల సీమకు తరలించడంపై చర్చించు కున్నారని తెలి పారు. రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు వారి సొంత పత్రిక లో రాశారని గుర్తుచేశారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీపడేది లేదన్నారు. బనకచర్ల వ్యవహారంపై ఏలా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించామన్నారు. తెలంగాణకు గోదా వరి, కృష్ణా నదులే జీవనాధారమనీ, రాష్ట్ర ప్రభుత్వా నికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. 2016, సెప్టెంబరు 21న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించిందన్నారు. ప్రతి సంవత్సరం 3000 టీఎంసీల నీరు వృధాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తున్నదని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. మూడు వేల టీఎంసీలు వృధాగా పోతున్నాయని మొదట మాట్లాడింది ఆయనేనని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా రికార్డు రూపంలో ఉందనీ, రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని అప్పట్లో తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారని వివరిం చారు. గోదావరి–బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నామని తెలిపారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించు కుంటామనీ, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకు నేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. గోదావరి బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించామన్నారు. అన్ని పార్టీలను కలుపుకుని పోరాడుతామని తెలిపారు.తెలంగాణకు కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు సరిపోతాయని అప్పుడే కేసీఆర్ ఒప్పుకుని సంతకం చేశారని గుర్తు చేశారు. అప్పట్లో కేసీఆర్ చేసిన సంతకం ఈరోజు తెలంగా ణకు ప్రతిబంధకంగా మారిందని వివరించారు.

**అలా చేస్తే అడ్డుచెప్పం: సీఎం**

గోదావరి బేసిన్‌లో తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతున్నదని సీఎం రేవంత్ అన్నారు. గోదావరిలో హక్కుగా ఉన్న 968 టీఎంసీలు వినియోగించుకునేందుకు తమకు అనుమతి ఇవ్వాలన్నారు. కృష్ణాబేసిన్‌లో 500 టీఎంసీలు, గోదావరిలో 1000 టీఎంసీలకు ఎన్‌వోసీ ఇస్తే ఏపీ బనకచర్లకు ఎలాంటి అభ్యంతరాలు చెప్పబోమని వ్యాఖ్యానించారు. తమ ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా మిగులు జలాలు ఉన్నాయని ఏపీ చెబుతున్నదన్నారు. కృష్ణాజలాల్లో పదేండ్లల్లో 299 టీఎంసీలు ఏనాడైనా వాడారా అని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన ద్రోహంతో ఏపీకీ నీళ్లు వెళు తున్నాయని అన్నారు. ఐదు నెలలుగా తెలంగాణ అభ్యంతరాలతోనే బనకచర్ల అనుమతిపై కేంద్రం పునరాలోచనలో పడిందన్నారు. కేసీఆర్ చేసిన పాపంతో ప్రాజెక్టులు పూర్తికాలేదనీ, దక్షిణ తెలంగాణలో ప్రాజెక్టులు పూర్తిచేయకుండా కేసీఆర్ ద్రోహం చేశారని వ్యాఖ్యానించారు.

**చంద్రబాబుకు అల్టిమేటం**

ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ అల్టీమేటమ్ ఇచ్చారు. కేంద్రంలో పలుకుబడి ఉంది కదా అని అన్ని ప్రాజెక్టులకు అనుమతులు వస్తాయని అనుకోవద్దు..అది భ్రమే అవుతుంది. బనకచర్లను ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసని సీఎం అన్నారు.తమ హక్కుల కోసం ఎక్కడా రాజీపడేది లేదన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడతా మన్నారు. తమ హక్కులకు అడ్డువస్తే రాజ కీయంగా పోరాడుతామనీ, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని చెప్పారు. మోడీకి చంద్రబాబు, చంద్రబాబు మోడీకి అవసరం ఉందన్నారు. ఇద్దరు పరస్పరం సహకరించుకుంటున్నారని గుర్తు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

## వాసాలమర్రిని కేసీఆర్ గాలికొదిలేశారు

(మొదటి పేజీ తరువాయి)

కోల్పోయి బాధితులు తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకుని నివసిస్తున్నారని తెలిపారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకున్నదని గుర్తు చేశారు. సీఎం ఆదేశాల మేరకు వాసాలమర్రి గ్రామంలో సర్వే నిర్వహించి లబ్దిదారులను గుర్తించామని పేర్కొన్నారు. అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం, సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని విభలాపూర్‌లో గురువారం ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించనున్నట్టు మంత్రి తెలిపారు.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.

## ఇజ్రాయిల్ మూల్యం చెల్లించుకోక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకోవాలన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఉద్దేశిస్తూ.. అటువంటి బెదిరింపులకు భయపడమనే విషయం ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. అంతేకాదు అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయం అమెరికన్లు తెలుసుకోవాలన్నారు. ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న పోరులో అమెరికా జోక్యం చేసుకుంటే అది పశ్చిమాసియాలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి కూడా హెచ్చరించారు. ఘర్షణల నేపథ్యంలో తొలిసారి స్పందించిన ఆయన.. తమపై దాడులకు దీటుగా స్పందిస్తామన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని.. ఆయన సురక్షితంగా ఉన్నారని చెప్పారు. అయితే, ప్రస్తుతానికి ఆయన్ను చంపాలనుకోవడం లేదన్నారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా మారుతాయని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఖమేనీ ఈ విధంగా స్పందించారు.

# ఊరికో బస్సు.. ఇంటికో దీపం

(మొదటి పేజీ తరువాయి)




నుంచి ఈ పదేండ్లు అధకారంలో ఉన్న బీఆర్ఎస్ ఆర్టీసీని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. నిజంగా ప్రజల పట్ల నిబద్ధత, ఆలోచన ఉన్నవారే ప్రజలకు మేలు జరిగే సౌకర్యాలు కల్పిస్తారని, అందుకే రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీఎస్‌ఆర్టీసీ నిలదొక్కుకొని లాభాల బాట పట్టించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలను గౌరవించుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించా మన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలకు 186 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా రూ.6,250 కోట్లు ఆర్థిక శాఖ ఆర్టీసీకి చెల్లించాల్సి ఉండగా ఇందులో ఇప్పటికే రూ.6,210 కోట్లు చెల్లించినట్టు చెప్పారు. బ్యాటరీతో నడిచే 600 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని తెలిపారు. ఆర్టీసీ సంస్థ భవనాలపై సోలార్ ఉత్పత్తికి ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బస్సులు, బస్టాండ్ల ఆధునికీకరణ జరుగుతోందని తెలిపారు. మధిర బస్టాండ్ పరిసరాల్లో నీళ్లు నిలబడుతున్నాయని చెప్పగానే రవాణా శాఖ మంత్రి నివేదిక తెప్పించుకొని ఆర్టీసీ బోర్డులో ప్రవేశపెట్టిరూ.10 కోట్లు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు మధిరలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు జరుగుతు న్నాయని, ఆర్టీసీ డిపో డ్రయినేజీని వాటికి అనుసంధానం చేయాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్తు సరఫరా జరుగుతుందని అన్నారు. ఒకవేశ విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెనువెంటనే గుర్తించి మరమ్మతులు చేసేందుకు రియల్ టైం ఫీడర్ మేనేజ్‌మెంట్ సిస్టం (టీఆర్‌ఎఫ్‌ఎంఎస్), ఫాల్ట్ పాస్ ఏజ్ ఇండికేటర్స్ (ఎఫ్‌పీఐ) ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. ఆధునిక పరి జ్ఞానాన్ని ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్.. సంస్థల పరిధిలోని డాష్ బోర్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సమస్య ఏర్పడినా గుర్తించే అవకాశం ఈ ఆధునిక వ్యవస్థల ద్వారా వీలవుతుందని తెలిపారు.

## ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇంజనీర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ భారీ వర్షాలు, వరదల వల్ల రోడ్ల కనెక్టివిటీకి ఎక్కడా ఇబ్బంది రాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వరదల వల్ల డ్యామేజ్ అయిన రోడ్లు వెంటనే రీ స్టోర్ చేసేందుకు వీలుగా ఇసుక బస్తాలు, సిమెంట్ బస్తాలు ఏ.ఈ స్థాయిలో అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే నదులు, వాగుల వద్ద బ్రిడ్జిలు, కల్వర్టులపై ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, అందుకు అనుగుణంగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ సెంటర్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రధాన కార్యాలయ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని సూచించారు. వెంటనే సమస్య పరిష్కారం అయ్యేలా రాష్ట్ర స్థాయిలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గతంలో ఏర్పడిన గుంతల రోడ్లు పూడ్చేందుకు ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టామనీ, ఇంకా పెండింగ్‌లో ఉన్న రోడ్డు ప్యాచ్ వర్క్‌లపై అధికారులను ఆరా తీశారు. దినపత్రికల్లో వచ్చిన వార్తా కథనాల అంశాల్ని ప్రస్తావించి ఆయా రోడ్ల పరిస్థితి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బి స్టేట్ రోడ్స్‌కు సంబంధించి మొత్తం 1,214 గుంతలు ఏర్పడి 2,488 కి.మీ రోడ్డు పాక్షికంగా దెబ్బతిన్నాయనీ, 2,186 కి.మీ రోడ్డు మరమ్మతులు పూర్తయ్యాయనీ, ఇంకా 302 కి.మీ మరమ్మతులు కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన రోడ్ల ప్యాచ్ వర్క్‌లు వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్లు, భవనాల శాఖపై ప్రత్యేక బాధ్యతలు ఉంచారనీ, రాష్ట్ర మౌలిక అవసరాల అభివద్ధిలో రోడ్లు భవనాలు శాఖ గేమ్ ఛేంజర్ రోల్ పోషిస్తున్న నేపథ్యంలో త్వరలో ఆర్ అండ్‌బీ శాఖకు సంబంధించి రాష్ట్ర స్థాయి సమీక్ష నిర్వహిస్తామనీ, అధికారులు పూర్తి వివరాలతో సన్నద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వర్తింపజేసిన తరువాతే ఎన్నికలు జరపాలి

### మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ



**నల్గొండ,**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలులోకి వచ్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం నేతృత్వంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలంటే తప్పనిసరిగా రాజ్యాంగబద్ధమైన 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వం ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తే తెలంగాణలో మరో బీసీ ఉద్యమానికి ఇది నాంది అవుతుందన్నారు .ఈ కార్యక్రమంలో జడయ్య, అశోక్, మనీ, సురేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఈ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## రైతు భరోసా పై మాట్లాడే అర్హత లేదు

(మొదటి పేజీ తరువాయి)



మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్దిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు'అని మంత్రి తుమ్మల అన్నారు.

సామాజిక తెలంగాణ

జూన్ 19,గురువారం 2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ

**-వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి**



**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ మండల పరిధిలోని అల్లాదుర్గ్ లో మరియు రెడ్డిపల్లి లో ఈరోజు మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నలి అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు.అనంతరం శేషారెడ్డి గారు మాట్లాడు తూ రాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శేషారెడ్డి గారు అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేరుతో మోసం చేసింది అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్య స్థితిలో మన అల్లాదుర్గం మండలంలో ఎంతోమంది నీరు పేదలు ఉన్న వారికి ఒక్క ఇల్లును కూడా ఇవ్వలేదు ఏ రోజు కూడా వారిని ఆదుకున్న పాపాన పోలేదు కానీ మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారు మన అందోల్ నియోజకవర్గం లో ని అల్లాదుర్గ్ మండలంలోని అన్ని గ్రామాలకు మాత్రం అధిక మొత్తం లో ఇండ్లను ఇచ్చి పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని ఈ సందర్భంగా శేషారెడ్డి గారు అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం మండలానికి 400వందల ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా మరికొన్ని మంజురు అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మఇల్లు మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు తెలిపారు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు కోరారు ఈ కార్యక్రమాం లో ఎంపీడీవో చంద్రశేఖర్ ఏఈ కౌశిక్ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నరసింహారెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ మహేష్ కిసాన్ సెల్ అధ్యక్షులు బెతయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ డైరెకర్ట్ రాజు గ్రామ అధ్యక్షులు సదానందం శ్రీశైలం సుధాకర్ సురేష్ గౌడ్ పాండు రెడ్డి పల్లి యూత్ అధ్యక్షులు శ్రీకాంత సాబేర్ మోగులయ్య రేవంత్ పాండు నాయకులు ఇందిరామ్మ ఇళ్ల లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**MRPS గద్వాల్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశురాం**



**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక)జూన్ 18 :**

దళిత,గిరిజన పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఏటా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని ఎమ్మార్పీఎస్ గద్వాల్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశురాం మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.అయితే (2023-24, 2024-25) ఆయా పాఠశాలలకు ఫీజు కింద రూ.154 కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించ కపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసికొని పెండింగ్ లో ఉన్న బకాయిల ను త్వరగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండలం అధ్యక్షుడు బలిగేరి ఏసన్న మాదిగ, MRPS జిల్లా నాయకులు వినోద్ మాదిగ, బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ వీరరెడ్డి**



**భువనగిరి,రూరల్ 18సామాజిక తెలంగాణ**

భువనగిరి మండలం లోని అనంతారం గ్రామం లో భూ భారతి రెవెన్యూ సదస్సును తహసీల్దార్,అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.రెవిన్యూ సదస్సుకు ముఖ్య,అతిథిగా హాజరైన రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరరెడ్డి పాల్గొని మాట్లాడుతూ,భూ భారతి రైతు సదస్సులను ప్రతి ఒక్క రైతు,సాధారణ ప్రజలు ఉపయోగిం చుకోవాలని అన్నారు. 1979 లో జరిగిన ఆర్ ఓ ఆర్ ను అమలు చేయడానికి 10సం, పట్టిందని అన్నారు.ఇప్పుడు భూ భారతి ద్వారా రైతులకు ఎటువంటి తిప్పలు ఉండవని పక్కాగా పట్టాల అమలు జరగనుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు,అందరు సంతోషంగా ఉన్నారని అర్హులైన వారందరికీ ప్రభుత్వం సహకారం తో సంక్షేమ,పథకాలు అందుతున్నాయని అన్నారు.ఈ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ బలరామ్ గ్రామ పెద్దలు,మాజీ ఎంపీపీ ఎర్ర కళమ్మ శ్రీరాములు,ఫకీర్ కొండల్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ విఠల్ వెంకటేష్, మాజీ సర్పంచ్ హరిబాబు, సల్లా పాండు,గుర్రం రఘునందన్ రెడ్డి,గుర్రం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హాట్సాఫ్ పచ్చిమట్ల





**-నిరుపేద కుటుంబానికి పచ్చిమట్ల చేయూత**

**-ఇచ్చిన మాట ప్రకారం మృతుని కుమార్తెలకు స్కూల్ ఫీజు 60.000రూ, ఫీజు చెల్లింపు**

**-గొప్ప మానవతావాది**

**-పచ్చిమట్ల కలకాలం జీవించాలని బాధిత కుటుంబం దీవెనలు**

**భువనగిరి,రూరల్ 18సామాజిక తెలంగాణ**

భువనగిరి,మండలంలోని చందుపట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అండగా నిలిచారు.గ్రామానికి చెందిన,గుర్రం రామచంద్రయ్య కుమారుడు గుర్రం బిక్షపతి ( 45)ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా ఆయనకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ చేయూత నివ్వాలని,నిర్ణయిం చుకుని వారి,కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి ఇద్దరి కుమార్తెల చదువులకు సంబంధించి,స్కూల్ ఫీజులు మరియు బుక్స్,చెల్లించేం దుకు హామీ ఇచ్చారు.అదే విదంగా చిన్న కుమార్తె కి మిగతా 3 సంవత్సరముల ఫీజు అనగా (10th క్లాస్ వరకు )గూడా కడతానని హామీ ఇచ్చినాడు.ఇచ్చిన హామీ మేరకు బుధవారం భువనగిరి మున్సిపల్, పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ యాజమాన్యానికి 60000/- చెల్లించి ఆ నిరుపేద కుటుంబానికి ఆసరాగా నిలిచారు.ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కలకాలం చల్లగా బ్రతకాలని ఇంత పెద్ద సహాయం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ ఆదినారాయణ మాట్లాడుతూ అన్న అంటే నేనున్నానని నిరుపేద ప్రజలను,ఆపదలో ఆదుకునే,ఆపద్బాంధవుడు శివరాజ్ గౌడ్ అని అన్నారు. కార్యక్రమం లో,బింగి బిక్షపతి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు, చింతకింది శ్రీధర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, బింగి వైకుంఠం పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,కస్తూరి బిక్షపతిపద్మశాలి సంఘం చేనేత,జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీచందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్,చిన్నం వెంకటేష్ జమ్ముల కుమార్ యూత్ మండల కార్యదర్శి,గుర్రం చిన్న పుల్లయ్య,గుర్రం జనార్ధన్, గుర్రం బిక్షపతి,మాజీ వార్డు మెంబర్ గుర్రం శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నీర్ రాములు,వేముల నరేష్ రెడ్డి పులి రాజు చిన్నం రవికుమార్, చిన్నం జగదీష్ దంతూరి సత్తయ్య గౌడ్,పిట్టల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని పట్టణం లో కరోనా క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో అమేజింగ్ స్టార్ అశోక్ వేముల నిర్మిస్తున్న ప్రియుడి మోజులో భార్య కుప్పకోలిన భర్త



**18 జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

అనే సామాజిక గేయం చిత్రకరిస్తున్నారు దీని యొక్క కథనం ఇప్పుడు సమాజంలో జరుగుతున్న వంటి కొన్ని సంఘటనలు వేముల అశోక్ కళ్ళకి కట్టినట్టుగా చూపిద్దామని చేస్తున్న ప్రయత్నం దీంట్లో భాగస్వాములైన గోదావరిఖని గోల్డ్ గుర్రం శ్రీనివాస్ దంపతులు దీనికి ముఖ్య అతిథిలు గా విచ్చి వారి చేతుల మీదుగా షూటింగ్ ప్రారంభం జరిగినదీ వేముల అశోక్ మానస అంగడి రమేష్ ముఖ్య పాత్రధారులుగా కెమెరామెన్ శివ విజయ్ నగనూరి దర్శకత్వంలో ప్రొడక్షన్ మేనేజర్ కోల్లూరి ప్రసాద్ హీరోయిన్ కాస్టింగ్ ఎస్ ఎస్ క్యాస్టింగ్ క్లబ్ శ్రీను శ్రీకాకుళం మేకప్ ఆర్టిస్ట్ టి అంజిబాబు మేకప్ అసిస్టెంట్ లక్ష్మణ్ దామెర రాజేష్ లింగన్న అనిల్ జ్ఞాని ఫిరోజ్ సహదేవ్ తదితరులు ఈ చిత్రీకరణలో పాల్గొన్నారు

# రామగుండంలో సామాజిక న్యాయం కార్యక్రమాలు శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో

**18 జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఈరోజు పాలకుర్తి మండలంలోని జి.డి. నగర్ GM ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించిన సామాజిక సంక్షేమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులు (FSC) లను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో

కళ్యాణలక్ష్మి లబ్ధిదారుల సంఖ్య: 35 షాదీ ముబారక్ లబ్ధిదారుల సంఖ్య: 2

మొత్తం పంపిణీ చేయబడిన మొత్తం: ?37,04,292 కొత్తగా మంజూరైన FSC రేషన్ కార్డులు: 149

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే మండల అధికారులు MPDO, MRO తదితరులు



పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా జనసామాన్యంలోకి చేరుతున్నాయో మరోసారి స్పష్టమైంది. ప్రజల అభ్యున్నతికి అంకితభావంతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పీటీసి,వార్డ్ మెంబర్ - ఎన్నికలకు ఇద్దరు పిల్లల నిబంధననూ ఎత్తివేయాలి

స్థానిక సంస్థ ఎన్నికలలో యువత పెద్ద ఎత్తున - పోటీ చేయడానికి ముందుకు రావాలి

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పాట చేసిన కొమ్ముల ప్రవీణ్ రాజ్ తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా కన్వీనర్




**హైదరాబాద్ (సామాజిక తెలంగాణ దినపత్రిక)జూన్ 18 :** సోమాజిగూడ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ....త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నటువంటి ఇద్దరు పిల్లల నిబంధనను తక్షణమే 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి,రద్దు చేయాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేయడం జరిగింది. ఇద్దరు పిల్లల నిబంధన వలన గ్రామాలలో నాయకత్వం లక్షణాలు ఉన్న వ్యక్తులు వెనక పడుతూ అదే విధంగా వాళ్ళ హక్కులను కూడా అరించేటట్టుగా ఉన్నటువంటి ఈ ఇద్దరు పిల్లలు నిబంధనలను తక్షణమే రద్దు చేసిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని ప్రవీణ్ కోరారు. అదేవిధంగా స్థానిక సంస్థలలో పెద్ద ఎత్తున యువత ముందుకు వచ్చి పోటీలో ఉండాలని పిలుపునివ్వడం జరిగింది.బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాత స్థానిక సంస్థ ఎన్నికలనూ జరపాలి.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాట ఇచ్చి ఇప్పుడు ఆ రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థలు ఎన్నికలు పోవడం దుర్మార్గం, బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించకుండగా స్థానిక సంస్థలు ఎన్నికలు పోవడం,అంటేనే బీసీలను నయవంచనకు మరియు మోసం చేయడమేనని కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఫైర్ అయ్యారు.ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసిన తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.

## తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం



**సామాజిక తెలంగాణ పీఏ పల్లి మండల ప్రతినిధి (జూన్ 18)** పీఏ పల్లి మండల అధ్యక్షులుగా దున్న ముత్యాలు ఎన్నిక తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్ర ఆంజనేయులు పిఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామానికి చెందిన దున్న ముత్యాలు గారిని పిఏ పల్లి మండల అధ్యక్షులుగా నియమాక పత్రం అందించారు ఈ సందర్భంగా దున్న ముత్యాలు మాట్లాడుతూ పీఏ పల్లి మండలంలో అంబేద్కర్ యువజన సంఘాన్ని బలోపేతానికి కృషి చేస్తానని సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తానని ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు

## విద్యార్థులకు నోట్స్ బుక్స్ ప్లేట్ వాటర్ బాటిల్ అందజేసిన టీచర్ నాగరాణి





**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి అశోక్:** మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని హరిజన వాడలో స్థానిక టీచర్ నాగరాణి ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్స్,ప్లేట్స్, వాటర్ బాటిల్స్, అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో H M రాజేంద్రప్రసాద్, శివరాజ్ సర్,మాజీ ఎంపీపీ స్వప్న,ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల శేషు ,బొబ్బిలి సుధాకర్, గణేష్ తదిదరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

## బిఎస్పీ గద్వాల్ మండల అధ్యక్షులుగా గుర్రం గడ్డ శివ ను నియమించిన - బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి ఎస్.రాజు



**జోగులాంబ గద్వాల్ జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక)జూన్ 18 :** బీఎస్పీ నియోజకవర్గం అధ్యక్షులు బండారి ఎస్.రాజు మాట్లాడుతూ... బహుజనులకు రాజ్యాధికారం కోసం కొట్లాడే పార్టీ ఏదయినా ఉంది అంటే అది కేవలం బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీలు, మైనార్టీలు,అగ్రకుల ఆధిపత్య పార్టీల జెండాలు మోయడం బంద్ చేసి, బహుజన సమాజ్ పార్టీలో చేరి మహనీయుల ఆశయాల కోసం పోరాటం చేద్దాం రండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బిఎస్పీ దరూర్ మండలం ప్రధాన కార్యదర్శి దేవన్న, వరుణ్ పాల్గొన్నారు.

## పెద్ద ధన్వాడ ఇత్తనాలు ఫ్యాక్టరీ సందర్శనకు వెళ్తున్న రాష్ట్ర పౌర హక్కుల సంఘం నేతలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం.






**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక)జూన్ 18 :** ఐజ మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులు సమావేశమై పెద్ద ధన్వాడ ఇత్తనాలు ఫ్యాక్టరీ సందర్శనకు వెళ్తున్న రాష్ట్ర పౌర హక్కుల నేతల అరెస్టును ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మారుమూల ప్రాంతమైన పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మిస్తున్న ఇత్తనాలు ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలని కోరుతూ చాలాకాలంగా ప్రజలు కోరుతున్న విషయము తెలిసిందే ఈనెల నాలుగో తేదీన ఫ్యాక్టరీ యజమానుల గుండాయిజానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే ఆ సందర్భంగా జరిగిన ఆందోళనలో ఫ్యాక్టరీ యజమానుల కంటైనర్ ఇతర వాహనాలు ధ్వంసం అయ్యాయి ప్రజలు గత సంవత్సర కాలంగా వ్యతిరేకిస్తున్న అన్ని పార్టీలు మద్దతు పలుకుతూ ఫ్యాక్టరీని కట్టనీయబోమని రద్దు చేస్తామని హామీలు ఇచ్చి హామీలను మరిచి మళ్ళీ ఫ్యాక్టరీని నిర్మించడానికి



సన్నాహాలు చేస్తున్నారని తెలిసి ప్రజలు ఆందోళన గురై వ్యతిరేకించారు.ఈ సందర్భంగా ఈ ఆందోళనల నేపథ్యంలో 40 మంది అమాయక రైతులపై కేసులు బనాయించారు 12 మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు.12 గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్న సందర్భంగా వారిని పరామర్శించడానికి వెళ్తున్న రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను పరామర్శించకుండగా అడ్డుకుంటున్నారు,అదే రకంగా బుధవారం రాష్ట్ర పౌర హక్కుల సంఘము నేతలు బాధిత గ్రామాలకు వెళ్లి ప్రజలకు ధైర్యం చెప్పడానికి నిజనిర్ధారణకు వెళ్తున్న సందర్భంగా అరెస్టుకు గురయ్యారు ఎర్రబల్లి చౌరస్తాలో అరెస్టు చేసి ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లోఉంచడం జరిగింది.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీలు ఖండించాయి. అరెస్టు అయిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ ప్రొఫెసర్ నారాయణరావు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుభాన్ జిల్లా అధ్యక్షులు జెక్క బాలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఇతరులు ఉన్నారు వీరిని వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతూ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పౌర హక్కుల జిల్లా నేత విజయభాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు,టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్, ప్రజాసంఘాల నాయకులు కృష్ణన్న పౌర హక్కుల నాయకులు ఆంజనేయులు, ఎల్కూరు మహేష్,రైతు సంఘం నాయకులు కర్రెప్ప,దేవదానం, భీమన్న టిడిపి తదితరులు ఉన్నారు.

## సొంత ఊరు,సొంత బడి ఏదో చేయాలనే తపన .. వెంకటకృష్ణ

-బడి పిల్లలకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు బహుకరణ.

-ఊరుకి, ఊరిలో ఉన్న ప్రజలకు ఎంతోకొంత సహాయపడాలనే ఆశ.

-ఎన్నో కార్యక్రమాలతో ప్రజల ఆదరాభిమానాలు పొందారు.

-సంపసాల అశోక్ మెమోరియల్ నిర్వాహకులు వెంకటకృష్ణ.



**కల్లూరు (జూన్ 18), సామాజిక తెలంగాణ.** స్థానిక ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సంపసాల అశోక్ మెమోరియల్ నిర్వాహకులు విద్యార్థులకు అవసరాలను గుర్తించి నోట్ బుక్స్, పలకలు, పెన్నులు వగైరా వారి మెరుగైన భవిష్యత్తు కోసం ఎంతోకొంత సహాయపడాలనే ఉద్దేశంతో ఈరోజు సంపసాల వెంకటకృష్ణ సొంత గ్రామమైన చెన్నూరు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆర్ చేత బహుకరించారు.రాజకీయంగా గురువులైన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శిష్యులుగా ఉండి ఊరి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అనునిత్యం ప్రజలతో మమేకమవుతూ సేవలను అందిస్తున్నారు. చెన్నూరు ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను చేతి పంపును నిర్మించి స్థానిక ప్రజలకు అందించారు. అలాగే చంపసాల అశోక్ మెమోరియల్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో రక్తహీనత ఉన్న పిల్లలకు బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ నిర్వహించి రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఉచితంగా రక్తాన్ని అందించి ఎందరో ప్రాణాలను కాపాడినవారు అయ్యారు. ఇలా వారి చేతనైనంతలో ఏదో ఒక కార్యక్రమంతో ప్రజలలో మమేకమవుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఒక మంచి నాయకుడిగా ఒక మంచి ప్రజా సేవకుడిగా ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ ఉన్నారు సంపసాల అశోక్ మెమోరియల్ నిర్వాహకులు సంపసాల వెంకటకృష్ణ. ఎంతోకొంత ప్రజలకు ఉపయోగపడాలని తపన తాపత్రయం రాజకీయ గురువు అయిన మట్టా దయానంద్ నీ చూసి అలవర్చుకున్నట్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## నియమ నిబంధనలు పాటించని,అనుమతులు లేని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం




**18 జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్** మండల విద్యాధికారికి వినతిపత్రాన్ని అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు. ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం . రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనుమతులు లేని, నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని రామగుండం మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలలకు అనుమతులు లేకున్నా,రంగు రంగుల కరపత్రాలతో, హంగు ఆర్భాటాలతో, ఆకర్షించే విధంగా,లేనివి ఉన్నట్టుగా చూపిస్తూ ,మా పాఠశాలలో చేరితే ఫీజులో రాయితీ కల్పిస్తామని, మాయ మాటలు చెప్పి,చేరిన తర్వాత మొత్తం ఫీజు కట్టాలంటూ విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ,మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాలలకు ప్రభుత్వం నుండి అనుమతులు ఉన్నాయా! లేవా! అని తెలుసుకొని చేర్పించాలని ఆయన అన్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా నడుపుతున్న, ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని, అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం మండలం అధ్యక్షులు మాతంగి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
జూన్ 19,గురువారం 2025

# శ్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో కలిసి తడ్కపల్లి గ్రామాన్ని సందర్శించారు

**-ఈ సందర్భంగా త్రీటౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ**

(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో...లింగాల బాబు)
రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలి ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు



సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

**ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు.**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్ల ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు.గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## జనగామ నూతన మండల కమిటీని ప్రకటించిన భాజపా జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి.లిమండల అధ్యక్షుడు గుండెబోయిన భూమయ్య



18 జూన్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్
జనగామ మండలంలో 45 మందితో జాబితాను తయారు చేసి మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య జిల్లా అధ్యక్షులుకు పంపగా ఈరోజు నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి ప్రకటించడం జరిగింది...

మండలం ప్రధాన కార్యదర్శులు
(1)ఇరుగురాల శివకుమార్
(2)బండారి శ్యామ్
ఉపాధ్యక్షులు
(1) ఓంకార్ భరత్
(2) కృదాశి శంకర్
(3) పంగ రవి (4) ఇప్ప యేసులత కార్యదర్శులు (1) బియ్యాల మహేందర్
(2) గడ్డం శ్వేత ప్రియ (3) కొమరవెల్లి విశ్వనాథ్ (4) కళ్ళేపల్లి శ్రీనివాస్

కోశాధికారి(1)గుండబోయిన పృథ్వీరాజ్ ప్రతీ గ్రామం మరియు పట్టణాలలో భారతీయ జనతా పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం కోసం ఈ కమిటీ నియామకం చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కమిటీ ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులకి మరియు కమిటీ ఏర్పాటుకు సహకరించిన SC మోర్చా జాతీయ కార్యదర్శి S కుమార్ కి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి గారికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు...

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గిరిధర్ రెడ్డి.



జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి జూన్ 18
హైదరాబాద్ సచివాలయంలో బుధవారం కార్మిక, ఉపాధి శిక్షణ మరియు కర్మాగారా లు, ఘనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిధర్ రెడ్డి తో పాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఉన్నారు.

# ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్





భువనగిరి,జూన్ 18 సామాజిక తెలంగాణ
భువనగిరి పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో,ఆటో డ్రైవర్ లకు,బస్ డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా,హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్కె ఇమ్రాన్ మాట్లాడుతూ ఆటో యజమానులు తమ ఆటోలలో పరిమితి,మించి ప్రయాణికులను తీసుకొని వెళ్ళరాదని అన్నారు. ముఖ్యం గా స్కూల్ విద్యార్థులను తీసుకొని వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని,విద్యార్థుల కు సంబందించిన స్కూల్ బ్యాగులను,ఎడమ వైపు అద్దం వద్ద పెట్టకూడదని అన్నారు.దాని వల్ల ఇతరులకు ఆక్సిడెంట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరు విధిగా లైసెన్సు కలిగి ఉండాలని తమ వాహనాలకు సంబంధించి అన్ని ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు.అలాగే బస్సులు నడిపే డ్రైవర్ లు కూడా తమ బస్సులలో కెపాసిటీ కంటే అధిక విద్యార్థులను సీట్లలో కూర్చో పెట్టరాదని అన్నారు. విద్యార్థుల విషయం లో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.బస్సు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా నడపాలని సూచించారు.విధిగా అందరు హెవీ డ్రైవింగ్ లైసెన్సు పొందాలని స్కూల్ బస్సు లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ను అందుబాటులో లోకి ఉంచాలని తెలిపారు. ఫిట్నెస్ లేని బస్సులను ఆటోలను నడపరాదని అన్నారు. ఒకవేళ జరగరానిది ఏదైనా జరిగితే ఉపేక్షించేది లేదని మోటార్ వెహికల్ చట్ట ప్రకారం వాహనాలను సీజ్ చేసి డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకుం టామని అన్నారుఅలాగే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ వెంకటేష్వర్లు మాట్లాడుతూ పరిమితికి మించి వాహనాలలో ఎక్కువ మందిని తీసుకెళ్ళరాదని ముందు సీట్లో ఎవరిని కూర్చోబెట్టరాదని అన్నారు. మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలను నడపరాదని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ ఐ,ఎస్ ఐలు విజయ్ కుమార్ ప్రవీణ్, ఏ ఎస్ ఐ లు వెంకన్న హబీబొద్దీన్ ఆర్టిఓ కానిస్టేబుల్ గౌస్ ట్రాఫిక్ పీసీలు ప్రభాకర్,ప్రశాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 18 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా///
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో రైతు భరోసా ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతని అన్నారు రైతు భరోసాను రైతులకు నాట్లు వేసే సమయంలోనే వేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకున్నా. ఇటు రైతులకు మహిళలకు ఉద్యోగస్తులకు సరైన సమయానికి డబ్బులను వేయడం జరుగుతుందన్నారు కార్యకర్తలు ప్రజల మధ్యన ఉంటూ స్థానిక సంస్థలలో విజయం సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సాహెబ్ కార్యదర్శులు గిరిధర్ రెడ్డి లింగం గౌడ్ శ్రీనివాసరెడ్డి డైరెక్టర్లు సూడిద రాజేందర్ తిరుపతిరెడ్డి మండే శ్రీనివాస్ గంట చిన్న లక్ష్మి లక్ష్మారెడ్డి రవీందర్ నాయకులు మర్రి శ్రీనివాసరెడ్డి చెన్ని బాబు గంట బుచ్చ గౌడ్ బండారు బాల్ రెడ్డి మల్లారెడ్డి రామచంద్రం పందిర్ల శ్రీనివాస్ బాపురెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం మహిళలలకు సత్వర న్యాయం

**గృహ హింసకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**న్యాయమూర్తి మాధవిలత**




భువనగిరి,జూన్ 18సామాజిక తెలంగాణ
యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత భువనగిరి లోని సఖి కేంద్రాన్ని సందర్శించారు.కేంద్రములో ఆశ్రయం పొందుతున్న వారిని విచారించి,వారికి కావాల్సిన న్యాయ సహాయం అడిగి తెలుసుకున్నారు మరియు సఖి కేంద్రం,నిర్వహణను తెలుసుకొని అడ్మిన్ వి. వినీలకు తగు సూచనలు చేసారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాధవిలత మాట్లాడుతూ,సుప్రీం కోర్టు వారు జారీ చేసిన ఆజ్ఞల, ప్రకారం జిల్లాలోని న్యాయ సేవ సంస్థలు గృహ హింస కేసులలోని మహిళా బాధితులకు,ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సలహాలు,అందచేయ బడుతాయని దీనికై టోల్ ఫ్రీ నెంబర్,15100 ద్వారా లేదా ప్రత్యక్షంగా న్యాయ సేవ సంస్థల కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపి దీనిపై తగిన ప్రచారం చేస్తున్నామని, సఖి కేంద్రం వారిని కూడా ఇట్టి విషయంపై తగిన ప్రచారాన్ని చేయాల్సిందిగా,సఖి కేంద్రం అడ్మిన్ మరియు కార్యక్రమం లో పాల్గొన్న సార్ప్ ఎన్. జి. ఒ ఫౌండర్ డా.ప్రమీలను కోరారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతి చట్టం రైతులకు ఒక వరం.

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య.**



మహేశ్వరం, జూన్ 18, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:
భూ భారతి చట్టం రైతులకు ఒక వరమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య అన్నారు. బుధవారం మహేశ్వరం గ్రామ పంచాయతీలో జరిగిన భూభారతి రైతు సదస్సుకు తాసిల్దార్ సైదులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో ఉన్న లోటుపాట్లను సవరించి కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతిని తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టం వల్ల పేద రైతులకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన చెప్పారు. రైతులు భూములకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులను చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నవత, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, శివగంగ దేవాలయ చైర్మన్ అల్లె కుమార్, సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, డైరెక్టర్లు బిక్షపతి, జావేద్, ఆంధ్యా నాయక్, సు భాష్, తదితరులు పాల్గొన్నారు.

## వికసించకుండానే వాడిపోతున్న రాజీవ్ యువ వికాస్ పథకం.

### లబ్ధిదారులకు మొండి చేయి చూపిస్తున్న కాంగ్రెస్ సర్కార్.



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి జూన్ 18**

బుధవారం రోజు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు ఆదేశాల మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బారాస నాయకులు మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వల్లే విజయవంతంగా చెత్తబుట్టలోకి చేరిపోయిందని ఈ పథకం అమలు విధానం పై పునరు ఆలోచన చేస్తామని రాష్ట్ర క్యాబినెట్ తెలంగాణ యువతపై ఓ పిడుగు ను పడేసిందని బారాస నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామారవి కిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు బండి మోహన్, యువ నాయకులు దీపక్, బిఆర్ఎస్ అధ్యక్షులు రాకేష్ ,బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు ఓంకార్ ర్, ఫయాజ్, రోహిత్, శ్రీనాథ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సెట్విన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు.






**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి జూన్ 18**

మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో సెట్విన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తదితరులు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన- మంత్రి డా వాకిటి శ్రీహరి

### మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించిన మంత్రి





**మక్తల్: జూన్ 18: సామాజిక తెలంగాణ న్యూస్:**

మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం వడ్వాట్ గ్రామానికి చెందిన లలిత భర్త అశోక్ మహబూబ్ నగర్ వెళ్ళి తిరిగి మక్తల్ కు వస్తుండగా మార్గమధ్యంలో బండ్రపల్లి దగ్గర లలిత రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా విషయం తెలుసుకున్న మంత్రి గారు ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి పరిస్థితిని చూసి ఆసుపత్రికి చెందిన డాక్టర్లతో గాయాల పాలైన లలితకు అత్యవసర సేవలు అందించాలని మెరుగైన వైద్యం చేయాలని డాక్టర్లను ఆదేశించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్య క్రీడలు & యువజన శాఖ మంత్రి వర్యులు డా"వాకిటి శ్రీహరి

అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులతో మీరు ఆ ధైర్య పడకుండా ధైర్యంగా ఉండమని మీకు ఏ అవసరం వచ్చినా మీకు అందుబాటులో ఉంటానని మంత్రి అన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వర రావు

**ఏలూరు సామాజిక తెలంగాణ.**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని, భారత కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ,ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నుండి ద్విచక్ర వాహనాలపై విజయ విహార్ సెంటర్, ఫైర్ స్టేషన్, ఫ్లై ఓవర్, జ్యూట్ మిల్లు, పెద్ద పోస్ట్ ఆఫీస్, కుండీ సెంటర్,మెయిన్ బజార్, పాత బస్టాండ్,కర్ర వంతెన పవర్ పేట స్టేషన్ రోడ్డు మీదుగా ఏలూరు నగరంలో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి 99 వసంతాలు పూర్తి చేసుకొని వందో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో పార్టీ అంతర్గత మహాసభలు ప్రతి మూడేళ్లకు ఒకసారి నిర్వహించుకుంటామని అందులో భాగంగా ఏలూరు జిల్లా రెండవ మహాసభలు జూలై 5,6,7 తేదీలలో చింతలపూడి మండలంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరు నగరంలో ఏరియా సమితి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ 1925లో ఆవిర్భవించిన తర్వాత స్వాతంత్ర్య పోరాటంలో కార్మికుల్ని కర్షకుల్ని శ్రమజీవులని ఐక్యపరిచి పోరాటాలు పోరాటాన్ని ఉధృతం చేసిందని తెలిపారు స్వాతంత్ర్య అనంతరం దున్నేవాడికి భూమి కావాలని పిలుపునిచ్చి లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిందని అంతటి ఘన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ ప్రతి మూడేళ్లకు ఒకసారి మహాసభలు నిర్వహించుకుని గత ఉద్యమాలను పునః సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకొని ప్రజల పక్షాన పోరాడడానికి నూతన నాయకత్వం ఎన్నిక జరుగుతుందని తెలిపారు ఈ మహాసభల జయప్రదాయానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిరంతర ఉద్యమాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జరుగుతున్నాయని, ప్రజలకు వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కమ్యూనిస్టు పార్టీ మహాసభలలో చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపకల్పన జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, మావూరి విజయ మాట్లాడుతూ సిపిఐ ఏలూరు జిల్లా మహాసభలను ఘనంగా నిర్వహించాలని ఏలూరు ఏరియా నుండి అధిక సంఖ్యలో జిల్లా మహాసభకు తరలి వెళ్లి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, పొటేలు పెంటయ్య,ఏరియా కార్యవర్గ సభ్యులు ఎంఎ హకీమ్, 29వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి 16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరు సుధారాణి,2వ డివిజన్ కార్యదర్శి లక్కోజు జగదీశ్వరి 1వ డివిజన్ సహాయ కార్యదర్శి వెదురుపర్తి శారద, కండ్రిక గూడెం కార్యదర్శి బాలిన కృష్ణ ప్రసాద్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శివకుమార్,జిల్లా నాయకులు మంద క్రాంతి కుమార్, లక్క పాము చిట్టిబాబు,జుజ్జువరపు సురేంద్ర, కొండేటి విక్రమ్,బుగ్గల ప్రభాకర్, ఉప్పులూరి కేశవరావు,మరకాల సందీప్, కృష్ణ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న సన్నకారు రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్.





### -రైతుబంధు వచ్చేవరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.
### -సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి.

**మహేశ్వరం, జూన్ 18, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**

చిన్న సన్న కారు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మహేశ్వరం సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో రైతులకు రైతు బందును వేస్తున్నారని మహేశ్వరం మండల రైతులకు రైతుబంధును ఎందుకు వేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నందుననే మహేశ్వరం మండలంలో రైతుబంధు ను నిలిపివేయడం జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మహేశ్వరం మండలంలో 13, 470 మంది రైతులు రైతుబంధు కోసం ఎదురు చూస్తున్నారని వారందరి ఖాతాలలో డబ్బులను జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ఏనాడూ రైతులను విస్మరించలేదని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు మూడు రోజులలో రైతుల ఖాతాలలో డబ్బులను జమ చేయాలని లేనిచో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని, కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనియ్యమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. రైతులకు న్యాయం జరగని పక్షంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడతామని వారు తెలిపారు. అనంతరం తాసిల్దార్ సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్,నాయకులు అంబయ్య యాదవ్, ఆనందం, నవీన్, దేవులా నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, మాజీ సర్పంచులు స్లీవారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుత్తి పాండు, మాజీ ఎంపిటిసి రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్, బొల్లు శ్రీశైలం, ఆంజనేయులు గౌడ్, రైతు వంగూరి మల్లయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు ఆసరా.

### మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్.



**మహేశ్వరం, జూన్ 18, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్ అన్నారు. బుధవారం నేదునూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు 40 వేలు, నిర్మలకు 60 వేల రూపాయలు సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను బుధవారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ ఆదేశాల తో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ వైస్ ఎంఫ్ అండ్ చెక్కులను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివగల్ల యాదయ్య, యుగేందర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, కందుకూరు మండల యూత్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి పాండు నాయక్, నాయకులు నరసింహ, యూత్ అధ్యక్షుడు శివశంకర్, శివకృష్ణ, రాణా ప్రతాపరెడ్డి, ఢిల్లీ శ్రీధర్, బాబు, రాకేష్ గౌడ్, దర్శన్, సురేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులలో నమోదు డిజిటల్ పాసు బుక్ లో నమోదు లేకుండా సాదా బైనామా ఉన్న భూ సమస్యల పరిష్కారం

-జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్
-నర్సింగాపూర్ గ్రామ భూభారతి రెవెన్యూ సదస్సుల్లో విశేష స్పందన
-గిర్దావర్లు షేమ్ షోద్దీన్, భూమయ్య




**జగిత్యాల జిల్లా బ్యూరో (సామాజిక తెలంగాణ న్యూస్)**

జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామంలో భూసమస్యలు పాత రికార్డులలో నమోదు అయి ఉండి డిజిటల్ పాసు బుక్ లో నమోదు లేకుండా ఉన్న వాటివి, సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన వాటికి, గతంలో రిజిష్టర్ డాక్యుమెంటరీ ద్వారా కొనుగోలు చేసి మ్యుటేషన్ చేసుకోకుండా ఉన్న వాటిని పట్టాదారు పేరు తండ్రి పేరు సవరణ, విస్తీర్ణం సవరణ మొదలగు సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరిగినదని తెలిపారు.రికార్డులో తప్పులు సవరణ, తదితర భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న కొత్త చట్టం భూభారతి ద్వారా రైతులకు మేలు జరిగేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామములో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరంగా తయారయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ లు భూమయ్య , శ్యేముషోద్దీన్, సీనియర్ సహాయకులు గంగారాం, జూనియర్ సహాయకులు నిరంజన్, రాజేందర్, భాస్కర్, గంగరాజం, సుజాత, జయ, సల్మాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కారోబర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట అభివృద్ధికి కృషి చేస్తా...మంత్రి వివేక్

-ఉమ్మడి మెదక్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రి వివేక్ నియామకం,
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలి
- ప్రజల కష్టాలు తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యం
- పార్టీ అభివృద్ధికి నాయకులు పనిచేయాలి
- మంత్రి వివేక్ వెంకటస్వామినీ కలిసిన పూజల హరికృష్ణ



**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో...లింగాల బాబు)**

సిద్దిపేట అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉమ్మడి మెదక్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర కార్మిక భూగర్భ గనుల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైనందుకు సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువ తో సన్మానం చేశాడు. సిద్దిపేట సమస్యలు అభివృద్ధి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని అన్నారు.

# మనోధైర్యాన్ని పెంచే విధంగా పేరెంట్స్ సంభాషిస్తూ ఉండాలి

-ఆటిస్టిక్ ఫ్రైడ్ డే సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యకర్త సందీప్



**హైదరాబాద్, జూన్18, సామాజిక తెలంగాణ:**

ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ ఆటిజం లేదా ఆటిజం స్పెక్ట్ర మ్ డిజాస్టర్ అనేది ఒక మానసిక అభివృద్ధి సంబంధిత సమస్య ఇది చిన్నప్పటినుండే కనిపించవచ్చు అని తెలియజేశారు ఇలాంటి వారిలో మనోధైర్యాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగించే విధంగా రిపేరెన్స్ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా సంభాషిస్తూ ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా ఆయన మరిన్ని అంశాలను వివరిస్తూ...

ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్డి) అంటే ఏమిటి?ఆటిజం లేదా ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏ.ఎస్.డి) అనేది ఒక మానసిక అభివృద్ధి సంబంధిత సమస్య. ఇది చిన్నప్పటి నుండే కనిపించవచ్చు. ఈ సమస్య ఉన్న పిల్లలు లేదా పెద్దలు ఇతరులతో మాట్లాడటంలో, కలిసిమెలిసి ఉండటంలో మరియు ప్రవర్తనలో కొన్ని ప్రత్యేకతలు చూపిస్తారు.

ఆటిజం ఉన్న వ్యక్తుల్లో కనిపించే ముఖ్య లక్షణాలు:

సామాజిక పరస్పర చర్యలో ఇబ్బందులు

. ఇతరులతో కంటి చూసి మాట్లాడలేరు.

- ముఖభావాలు, హావభావాలు అర్థం చేసుకోలేరు.
- స్నేహితులను చేసుకోవడంలో ఇబ్బంది పడతారు. మాటలతో సంబంధిత సమస్యలు (కమ్యూనికేషన్):
- మాఈట్లాడటానికి ఆలస్యం కావచ్చు లేదా పూర్తిగా మాట్లాడకపోవచ్చు.
- మాట్లాడినా, ఇతరులు చెప్పింది సరిగ్గా అర్థం చేసుకోలేరు.
- ఒకే మాటలు పదే పదే అంటూ ఉండవచ్చు.

**పునరావృత ప్రవర్తనలు:**

-ఒకే పని లేదా ఆటను పదే పదే చేయడం.

-ఒకే రకంగా వస్తువులను అమర్చడం (ఉదా: ఆట బొమ్మలను వరుసగా పెట్టడం).

-కాళ్లు ఊపడం లేదా చేతులు చాపడం వంటివి తరచూ చేయడం. ఇంద్రియ సంబంధిత సమస్యలు:

-కొంతమంది బలమైన ధ్వనులు, వెలుతురు, లేదా మోసే తాకిడికి ఎక్కువ సున్నితంగా స్పందిస్తారు.

-మరికొంతమంది వీటిని అసహ్యించుకోకుండా తక్కువగా స్పందిస్తారు. ముఖ్యంగా గుర్తుంచుకోవలసింది:

ఆటిజం ఒక్కో వ్యక్తిలో ఒక్కో రకంగా కనిపిస్తుంది ా అందుకే దీనిని "స్పెక్ట్రమ్" అంటారు. కొన్ని లక్షణాలు తక్కువగా ఉండవచ్చు, కొన్ని ఎక్కువగా ఉండవచ్చు. సరైన సహాయం, ప్రేమ మరియు శిక్షణతో ఆటిజం ఉన్న వ్యక్తులు కూడా మంచి జీవితం గడపవచ్చు. కావున తల్లిదండ్రులు ఓదార్పు లాగా కాకుండా ఉత్సాహంగా వారు వారి లోపాన్ని మర్చిపోయేలా ఉత్సాహ పరచితే ఎంతో మేలు అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

... డి సందీప్ (ఎమ్.ఎ.)
సామాజిక సేవా కార్యకర్త సేవ్ ఎర్త్ ఫౌండేషన్
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా

# రైతు భరోసా నిధుల విడుదల

**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిది**

ప్రస్తుత వానకాలం 2025-26 గాను రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 6000 రూపాయలు చొప్పున ప్రతి రైతుకు అందించడం జరుగుతుంది . దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం నిధుల విడుదల చేయగా ఈ రోజు వరకు ఇబ్రహీంపట్నం మండలంలో కూడా 11090 మంది రైతులకు గాను 8392 మంది రైతులకి 6.15 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది.మండలలో గల నాలుగు క్లస్టర్ లలో రైతు భరోసా అందిన రైతుల సంఖ్య మరియు అమౌంట్ గోధుర్ క్లస్టర్ పరిధి లో 2053 మంది రైతులకి 1.55 కోట్ల రూపాయలు.ఇబ్రహీంపట్నం క్లస్టర్ పరిధి లో 2069 మంది రైతులకి 1.49 కోట్ల రూపాయలు.వర్షకొండ కస్టర్ పరిధి లో 2231 మంది రైతులకి 1.63 కోట్ల రూపాయలు.వేములకుర్తి క్లస్టర్ పరిధి లో 2039 మంది రైతులకి 1.46 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగినది.

## అశోక్ నగర్ లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన అదన కలెక్టర్ (స్థానిక సంస్థ )& రామగుండం నగరపాలక సంస్థ జే అరుణశ్రీ



**18 జూన్ సామాజిక తెలంగాణ గోదావరిఖనిన్యూస్**

ఈరోజు స్థానిక అశోక్ నగర్ లోని బాలికల 533 మంది విద్యార్థులకు నూతనంగా ప్రభుత్వమే యూనిఫామ్ ఈరోజు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ చంద్రయ్య పాఠశాల హెడ్మాస్టర్ జి మల్లేశం ఎం మౌనిక పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా మాధవరం కాంతారావు



**కూకట్పల్లి సామాజిక తెలంగాణ.**

ప్రస్తుత సమాజంలో యాంత్రికమైన జీవనశైలితో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారు, మానసిక ప్రశాంతత మరియు శారీరక పటుత్వం పెంచేందుకు యోగా దోహదపడుతుందని కూకట్పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు అన్నారు, యోగా కొన్ని వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో పుట్టింది. ఋగ్వేదాలు, పౌరాణిక పుస్తకాలలో కూడా యోగా గురించి ప్రస్తావించబడింది. యోగాకు ముందు గురువే శివుడని చెబుతారు. మనస్సు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడానికి యోగా పనిచేస్తుంది. భారతీయ యోగాను చూసి ముక్కున వేలేసుకునే విదేశీయులు నేడు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ఆచరిస్తున్నారు, 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు.ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో175 మంది మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు, ఇక 2025 లో, అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క థీమ్ " యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ." ఉంటుందని.. యోగా ద్వారా మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, భారతీయుల జీవిన విధానాన్ని ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చింది భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పూర్తితో ప్రతి సంవత్సరం కూకట్పల్లి స్వఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగా వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం జూన్ 21, ఉదయం 6 గంటలకు, కూకట్పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా వేడుకలకు ఆరోగ్యాభిలాషులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు విజ్ఞప్తి చేశారు.

# ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.

ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ.



**మహేశ్వరం, జూన్ 18, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**

జూన్ 31న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని మహేశ్వరం మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ బక్కని రవి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీర్పేట్ గ్రామంలో గ్రామ కమిటీలను నియమించారు. గ్రామ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీలను నిర్వహిస్తూ యువతను చైతన్య పరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమీర్పేట గ్రామంలో ఉన్న యువకులు 31న జరిగే ఆవిర్భావ దినోత్సవం లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అన్ని కులాల నాయకులను ఒక పండుగ వాతావరణం లో పాల్గొనే విధంగ అందరినీ కలుపుకొని పోవాలని ఆయన సూచించారు. 30 ఏళ్ల పోరాటంలో ఎమ్మార్పీఎస్ సాధించిన విజయాలను ఆయన యువతకు వివరించారు. మందకృష్ణ మాదిగ తీసుకోబోయే నిర్ణయంలో ప్రజలందరిని బాగ స్వాములను చేయాలని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కో- ఇన్చార్జ్ రఘువరన్ మాదిగ , అమీర్ పేట్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్ర తొంటసంతోష్, ఉపాధ్యక్షులు కరే యాదగిరి, ప్రధాన కార్యదర్శి హనుమంతు, కార్యదర్శి దినేష్ విద్యార్థి గ్రామ కమిటీ గజ్జల పవన్ కుమార్, కిరణ్ కుమార్, నల్ల సంపత్ సీనియర్ నాయకులు ఎర్ర కృష్ణ, తొంట జంగన్న ,నవీన్ కుమార్, నరసింహ, చంద్రమోహన్, రాజు, రాజేష్, నరసింహ, సురేష్, శ్రీనివాస్, కుమార్, ఆంజనేయులు, దావీద్ మాదిగ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా భూస రాజేశ్వర్ నామినేషన్



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**

ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ వేగం పుంజుకుంటోంది. ఈ క్రమంలో డబ్బా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త భూస రాజేశ్వర్ నేడు తన నామినేషన్ను దాఖలు చేశారు. కోరుట్లలోని సినారె భవన్లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరం చంద్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.భూస రాజేశ్వర్ గత 14 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా ఉన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీకి అంకితంగా పనిచేశారు.పార్టీ నిబంధనల ప్రకారం, దాఖలైన నామినేషన్లను జిల్లా కమిటీ పరిశీలించి తుది ఎంపికను త్వరలో ప్రకటించనుంది.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ దొంగ దీక్షలు దొంగ నిరసనలు

## కోట్లలో అభివృద్ధి పనులు జరుతుంటే నిద్రపోతున్నారా మండల అధ్యక్షులు పీరినాకి నవీన్



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ జూన్ 18.** . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్చుకోలేక తట్టుకోలేక ఉనికి కాపాడుకోవడం కోసం ధర్నా నిరసన కార్యక్రమం చేయడం సిగ్గుచేటు మణుగూరు మున్సిపాలిటీలలో మరియు గ్రామ పంచాయతీలలో మునుపెన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి వాటర్ ట్యాంకులు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు పట్టణం వరద ముంపుకు గురి కాకూడదని ప్రధాన ఉద్దేశంతో కట్టువాగు, మొట్ల వాగు, కోడిపుంజుల వాగు ల పై ప్రణాళికలను రూపొందించి కోట్ల రూపాయలను వెచ్చించి పూడిక తీత పనులను ప్రారంభించి పర్యవేక్షిస్తున్నటువంటి ప్రజా నాయకుడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గత మీ పాలనలో మణుగూరు మండలాన్ని అంధకారంలోకి నెట్టి దోచుకోవడం దాచుకోవడం సెటిల్మెంట్లు తప్ప అభివృద్ధిపై శ్రద్ధ పెట్టని మీరు ఈరోజు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికారులతో పలుమార్లు రివ్యూలు ఏర్పాటు చేసి అభివృద్ధికి సంబంధించిన పనులను కాంట్రాక్టర్లను ప్రోత్సహించి పనులు జరిగే విధంగా ఆదేశాలు జారీ చేస్తూ మండల అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్న ప్రజా నాయకుడు మరియు ప్రజా ప్రభుత్వం పైన కాంగ్రెస్ ఎమ్మెల్యే పాయం పైన నిందలు వేస్తూ దొంగ నిరసనలకు పునుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు ప్రజలు అంత గమనిస్తూనే వున్నారు తాగిన బుద్ధిచెపుతారు అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలియజేసారు.

# నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు 5.5 మీటర్ల వెడల్పు ఉండాల్సిందే

### -రోడ్ల నిర్మాణంలో నాణ్యత పై రాజీ పడేది లేదు

### -రోడ్ల నిర్మాణ పనితీరు పై అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షలో.... కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు



**మర్రిగూడ (సామాజిక తెలంగాణ న్యూస్ )** మునుగోడు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ ల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రోడ్ల పనుల పురోగతిపై మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సాగర్ రోడ్డు నుండి ముష్టిపల్లి వరకు, ముష్టిపల్లి నుండి నాంపల్లి వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని నాణ్యత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.. వీటితోపాటు అంగడిపేట నుండి లెంకలపల్లి వరకు చేపట్టబోయే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రొసీజర్ ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు... నాంపల్లి నుండి ఇడికుడ వరకు, ఇడికుడ నుండి కమ్మగూడెం(తెరట్ పల్లి) వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మార్చిన తర్వాత వాటి పనులకు సంబంధించి పురోగతి పై ఆరా తీశారు... వీటితోపాటు నియోజకవర్గంలో హేచ్ ఏ ఎమ్ కింద ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారనే విషయాలపై చర్చించారు... పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పిఆర్ రోడ్ల పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించారు... ప్రస్తుతం జరుగుతున్న 57 రోడ్ల పనులు ఎంతవరకు వచ్చాయి ఎప్పటి వరకు పూర్తవుతాయని ఆరా తీశారు... ఇవే కాకుండా మరో 34 పి ఆర్ రోడ్లు టెండరింగ్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు... ప్రస్తుతం జరుగుతున్న 89 రోడ్డు పనుల ప్రోగ్రెస్ పై ఫోకస్ పెట్టి ప్రతిరోడ్డు 5.5 మీటర్లు వెడల్పు తో నాణ్యతతో నిర్మించాలన్నారు... నియోజకవర్గం లోని ప్రతి పిఆర్ రోడ్డు 3.75 మీటర్ల నుండి 5.5 మీటర్ల వెడల్పుకి మార్చాలని అధికారులను ఆదేశించారు... నియోజకవర్గంలో ఏ రోడ్డును చూసినా కూడా 5.5 మీటర్ల వెడల్పుతో ఉండాలని సూచించారు.. విడతల వారీగా నియోజకవర్గంలోని అన్ని రోడ్లను నిర్మాణం చేసుకోవాలన్నారు..మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం కోసం, ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెప్పించే బాధ్యత నాదని, నాణ్యత రోడ్ల నిర్మాణం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమం లో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, మెటీరియల్ పంపిణీ.

### ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణీ చేసిన ఎస్ ఐ రాజ్ కుమార్



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ జూన్ 18**

తోగ్గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాతృ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు, జామెట్రీ మెటీరియల్ ను ఉచితంగా అందించారు. బుధవారం తోగ్గూడెం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై 40 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాజ్ కుమార్ మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులు ఉన్నతమైన విద్యను అందుకునేందుకు ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉంటారని , వారి కోసం మాతృ అభయ ఫౌండేషన్ నిర్వాహకులు ముందుకొచ్చి పాఠశాలల ప్రారంభ దశలోనే ఇలా నోట్ బుక్స్, ఇతర సామాగ్రి ని అందించడం అభినందనీయమని ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు. అలాగే మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు సేవలందించాలని కోరారు. కార్యక్రమం లో మాతృ అభయ ఫౌండేషన్ నిర్వాహకులు రామటెంకి రమేష్, ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్చార్జి చిట్టిమల్ల సతీష్ చారి, సురేష్, పూనెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ను కలిసిన పోలీస్ కమిషనర్ బి. అనురాధ ఐపిఎస్...



**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో...లింగాల బాబు)** సిద్దిపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కే. హైమావతి, ఐఏఎస్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు జిల్లాలోని శాంతిభద్రతలు, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, భూ భారతి సదస్సులు, తదితర అంశాల గురించి చర్చించుకున్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి గూడ శ్రీకాంత్ రెడ్డి నామినేషన్



**జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిది** ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గూడ శ్రీకాంత్ రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. కోరుట్ల పట్టణంలోని సినారె భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, మండల నాయకుల సమక్షంలో నామినేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా, మండల స్థాయి నేతలు హాజరయ్యారు. ముఖ్యంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, SC సెల్ అధ్యక్షుడు దుదిగం గంగాధర్, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి, మహిళ మండలి అధ్యక్షురాలు లక్కడి నర్సక్క, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల రమేష్, ఏర్ధండి గంగమాత టెంపుల్ చైర్మన్ నాచుపల్లి రాజ్ కుమార్, గుజ్జుల శ్రీను, AMC డైరెక్టర్లు తిప్పిరి అశోక్, దామేర శ్రీను, శంకర్ రెడ్డి, కళ్లెం గంగారెడ్డి, మీ బండి రాజేష్, రామానుజం, జంగ విజయ్, కనక జగన్, వాల్గొట్ నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శివ చరణ్ రెడ్డికి ఘన సన్మానం..



**మందమర్రి జూన్ 18 (సామాజిక తెలంగాణ)** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నీ అసిఫాబాద్ పర్యటనలో భాగంగా స్థానిక టోల్ గేట్ సమీపంలో బుధవారం యువజన కాంగ్రెస్ నాయకులు మహంతు అర్జున్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి, శ్రీరామోజు సాయి తేజ, నరేంద్ర ,శ్రావణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జులను కలిసిన కాంగ్రెస్ నాయకులు





**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి** కోరుట్ల పట్టణంలో జిల్లా కాంగ్రెస్ నాయకుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకు వచ్చిన ఏఐసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్‌లను టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సూచనల మేరకు కాంగ్రెస్ నేతలు కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ, "పట్టణ, బ్లాక్, మండల అధ్యక్ష పదవులను కనీసం పదేళ్లు పార్టీ కోసం అంకితంగా పనిచేసిన వారికి ఇవ్వాలి. ఉద్యమాల్లో, పార్టీ కార్యకలాపాల్లో ముందుండిన వారికి తగిన గౌరవం లభించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, కోరుట్ల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి రజి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుంటాల వికాస్, మాజీ ఉపసర్పంచులు ఎండి రహీం, సల్ల సునీల్, కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్ రెడ్డి, మిట్టపల్లి మహేష్, గోపిడి నరేష్, బైండ్ల శ్రీకాంత్, ఎట్టెం మల్లేశ్, కజీర్, కోరే రాజ్ కుమార్ తదితర యువకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్.

### ఎమ్మార్వో సురేష్ కుమార్ చేతులు మీదుగా 18లక్షలు రూపాయల చెక్కుల పంపిణీ



**మాడుగులపల్లి/ నల్గొండ/ జూన్ 18:(సామాజిక తెలంగాణ):-** ఈరోజు నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం నల్గొండ నియోజకవర్గనికి చెందిన మాడుగులపల్లి, ఇందుగుల, చెరువుపల్లి, దాచారం, గ్రామాలకు చెందిన 18మంది లబ్దిదారులకు ఎమ్మార్వో సురేష్ కుమార్ చేతుల మీదిగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. ఈ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ 18,02,088 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్ఐ రేణుక ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఖాతాల్లో రైతు భరోసా నిధులు జామ జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకటేశ్వర్ల

**మహబూబ్నగర్ జూన్ 18: (సామాజిక తెలంగాణ)**

వానా కాలం సాగుకు సమాయత్తం అవుతున్న రైతులు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ జిల్లాలో ఇప్పటి వరకు 1,68,600 మంది రైతుల ఖాతాల్లో 119 కోట్ల 29 లక్షల 21 వేల 95 రూ.లు రైతు భరోసా నిధులు జమ ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో ఆనందం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం సీజన్ లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయం గా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు.

రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు



జూన్ 18 వ తేదీ ఉదయం 10 గంటల వరకు 1,68,600 మంది రైతులకు 119 కోట్ల 29 లక్షల 21 వేల 95 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ తెలిపారు వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 18 ఉదయం 10 గంటల వరకు

జిల్లాలో వానాకాలం – 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 17 మండలాల నుంచి 2,54,059 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్దిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 255 కోట్ల 48 లక్షల 92,446 రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 184 కోట్ల 34 లక్షల 993 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 1,68,600 మంది రైతులకు 119, 29, 21,095 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.

ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

అడ్డాకుల మండలంలో 7470 మంది రైతులకు 5 కోట్ల 59 లక్షల 32,407 రూ.లు,

భూత్పూర్ మండలంలో 11,459 మంది రైతులకు 8 కోట్ల 13 లక్షల 89,657 రూ.లు,

సి.సి.కుంట మండలంలో 8234 మంది రైతులకు 6 కోట్ల 48 లక్షల 23,239 రూ.లు,

దేవరకద్ర మండలంలో 12,175 మంది రైతులకు 8 కోట్ల 36 లక్షల 82,065 రూ.లు,

కౌకుంట్ల మండలంలో 5276 మంది రైతులకు 4 కోట్ల 20 లక్షల 77,705 రూ.లు,

మూసాపేట మండలంలో 5,877 మంది రైతులకు 4 కోట్ల 28,106 రూ.లు, బాలానగర్ మండలంలో 11,260 మంది రైతులకు 7 కోట్ల 50 లక్షల 7442 రూ.లు, జడ్చర్ల మండలంలో 14,585 మంది రైతులకు 10 కోట్ల 94 లక్షల 82,415 రూ.లు,

మిడ్జిల్ మండలంలో 10,230 మంది రైతులకు 8 కోట్ల 83,862 రూ.లు ,

నవాబ్ పేట మండలంలో 14,498 మంది రైతులకు 10 కోట్ల ఒక లక్ష 15,984 రూ.లు,

రాజాపూర్ మండలంలో 7114 మంది రైతులకు 4 కోట్ల 94 లక్షల 79,478 రూ.లు,

గండీడ్ మండలంలో 9036 మంది రైతులకు 6 కోట్ల 41 లక్షల 29,558 రూ.లు, హన్వాడ మండలంలో 13, 928 మంది రైతులకు 9 కోట్ల ఒక లక్ష 1886 రూ.లు కోయిలకొండ మండలంలో 16,514 మంది రైతులకు 11 కోట్ల 56 లక్షల 28,883 రూ.లు, మహబూబ్ నగర్ అర్బన్ మండలంలో 3533 మంది రైతులకు ఒక కోటి 19 లక్షల 39,530 రూ.లు, మహబూబ్నగర్ రూరల్ మండలంలో 10083 మంది రైతులకు 6 కోట్ల 67 లక్షల 57,222 రూ.లు, మహమ్మదాబాద్ మండలంలో 7328 మంది రైతులకు 5 కోట్ల 42 లక్షల 61,661 రూ.లు రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని ఆయన అన్నారు. ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## రాయికోడ్ మండల డివిజన్ కమిటీ చైర్మన్ ఎన్నికైన కాచుర్ రావు గారిని సన్మానించిన గొరిల్లా మల్లేశం



**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

ఆందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండల కేంద్రంలో సమావేశం లో నూతనంగా ఎన్నికైన TPCC రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ గారు నూతనంగా రైకోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఎన్. కచూర్ రావు గార్లకి వట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గొర్లిల్ల మల్లేశం హృదయపూర్వకంగా సన్మానించడం జరిగింది.!

## పొదుపు సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన.



**మందమర్రి జూన్ 18 (సామాజిక తెలంగాణ)**

స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం మెప్మా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయ సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన నెయ్యి పచ్చళ్ళు, స్వీట్స్, మగ్గం వర్క్స్ మరియు బుట్టలు మెటీరియల్ మరియు ఆవు పేడతో చేసిన ఉత్పత్తులను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణంలోని ఆయా బ్యాంకు మేనేజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పొదుపు సంఘాల మహిళలను అభినందించారు. 50 రోజుల్లో వారికి అండగా నిలుస్తామని ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రాజాలింగు, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, మెప్మా టిఎంసి ఏనుగు రఘురాం,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోపికృష్ణ,లక్ష్మీ రాజు,శ్యామ్,వసంత్, కుమార్,రాజ్ కుమార్,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా రీసెర్చ్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ లో చెత్త ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయించిన మాజీ కౌన్సిలర్ దేశి శేఖర్ రెడ్డి

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్ చొరవతో రెడ్డి కాలనీకి చెత్త సేకరించేందుకు కొత్త ఆటో కేటాయింపు**

**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 18:(సామాజిక తెలంగాణ):-**

మిర్యాలగూడ పట్టణంలో 20వ వార్డు రెడ్డి కాలనీలో డంపింగ్ యార్డ్ ల చెత్త చెదారం ప్రదేశాలను గుర్తించి మున్సిపల్ అధికారుల కు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి బుధవారం తెలియజేయగా వెంటనే జెసిబి తో శుభ్రం చేయించారు. మన వార్డుకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు చెత్త ఆటో రావడం లేదు ఒకరోజు తప్పించి ఒకరోజు ఒక్కోసారి వారానికి రెండు సార్లు మాత్రమే చెత్త ఆటో రావడం జరిగేది మా సమస్యను గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పలుసార్లు విన్నవించుకోన్నా,మేము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగానే ఉంటూ మా సమస్య పరిష్కారానికి సహకరించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ప్రియతమ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి వార్డు సమస్యలను తెలియజేశారు. 20వ వార్డు చాలా పెద్దది గా ఉండి దాదాపుగా 20 అపార్ట్మెంట్లను కలిగి ఉన్నదని ఇట్టి వార్డుకు చెత్త ఆటో రోజు రాక పోవడం వలన స్థానిక ప్రజలు అదేవిధంగా



చుట్టుపక్కల షాపులవారు బండ్ల మీద చిరు వ్యాపారాలు నిర్వహించే వారు చెత్తను వార్డులో ఎక్కడపడితే అక్కడ వేసి రెడ్డి కాలనీ నీ అపరిశుభ్రంగా చేస్తున్నారని. అదే విధంగా వార్డులో పారిశుద్ధ్య సిబ్బంది కూడా సరిపోవటం లేదని ఎమ్మెల్యే కి తెలియజేయగా వారు వెంటనే స్పందించి ఒక కొత్త ఆటో రెడ్డి కాలనీకి కేటాయించడం జరిగింది. అదే విధంగా పారిశుద్ధ్య కార్మికులను కూడా పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి తెలియజేశారు. అదే విధంగా మన రెడ్డి కాలనీ ప్రజలు ఎమ్మెల్యే చేపట్టిన మన మిర్యాలగూడ పట్టణ పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచుకుంటూ వార్డ్ లో ఎక్కడ చెత్త వేయకుండా ఇంటి ముందుకు ఆటో వచ్చినప్పుడే అందులోనే చెత్త వేయాలని దేశి శేఖర్ రెడ్డి కోరారు.

## వెల్నెస్ సెంటర్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ



**మహబూబ్నగర్ జూన్ 18: (సామాజిక తెలంగాణ)**




మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల వెల్నెస్ సెంటర్ మార్చారు . అక్కడ వసతులు సక్రమంగా లేవని పేషెంట్లకు సరైన వైద్యం అందించకపోవడంతో అక్కడికి వచ్చిన రిటైర్డ్ ఉద్యోగులు జర్నలిస్టులకు మందులు సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కొందరు అంటున్నారు. బుధవారం వెల్నెస్ సెంటర్ ను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు వైద్యుల పనితీరుపై ఆరా తీశారు. అక్కడ మందులు సక్రమంగా లేవని విధులకు సక్రమంగా స్టాఫ్ రావడంలేదని వివరాలు సేకరించి విధులు సక్రమంగా నిర్వహించని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. వెల్నెస్ సెంటర్కు వచ్చే పేషంట్లకు సరి అయిన వైద్యం అందించి మందులను సరఫరా చేయాలని సూచించారు. ఇక్కడికి వచ్చే పేషంట్లకు సరైన వసతి కల్పించి వైద్యం అందించటానికి కృషి చేస్తామన్నారు. మందులు లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలని వెల్నెస్ సెంటర్ సూపర్నెంట్ కు సూచించారు . పేషెంట్లు ఇబ్బందులకు గురి అవుతున్నారని పలువురు పేషెంట్లు అంటున్నారు. ఇప్పటికైనా వెల్నెస్ సెంటర్లు కు మౌలిక వసతులు కల్పించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణను కోరారు .

# కల్లెడ గ్రామ గౌడ సంఘం భూమిపై వారంలోగా నివేదిక అందించండి

**ఎక్సైజ్ డిప్యూటీ సూపర్డెంట్ మురళీధర్**

**సామాజిక తెలంగాణ న్యూస్ పర్వతగిరి.**

మండలంలోని కల్లెడ గ్రామం గురించి ఇటీవల వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాలను మరియు జిల్లా కలెక్టర్ కు స్థానికులు చేసిన ఫిర్యాదు వల్ల మండలంలోని కల్లెడ గ్రామంలో గౌడ సంఘం భూమి కబ్జాలకు గురైనట్లు వస్తున్న వార్తలపై స్పందించిన కల్లెడ గీత సహకార సంఘం... అట్టి భూమిని ఎవరు కబ్జాకు గురి చేయలేదని కల్లెడ గీతా సహకార సంఘం వారి అవసరల నిమిత్తం అమ్ముకున్నామని ప్రాథమిక విచారణలో తెలిపారని ఎక్స్చేంజ్ డిప్యూటీ మురళీధర్ తెలిపారు. ఇందులో సహకార సంఘానికి



సంబంధించి ఎలాంటి వ్యక్తులు ఫిర్యాదు చేయలేదని హరితహారం లో భాగంగా నాటిన ఈత తాటి ఖర్జూర మొక్కలు తీసివేసినట్లు సహకార సంఘానికి చెందినవారు ఎవరు ఫిర్యాదు చేయలేదని మీడియా ప్రతినిధులకు తెలిపారు. సోషల్ మీడియాలో కావాలని కొందరు ప్రచారం చేస్తున్నారని ప్రచురణ లేని పత్రికలు అవాస్తవాలు రాస్తున్నాయని అక్రమార్కులకు వంత పాడినట్లు ఎద్దేవా చేసినట్లు మాట్లాడారు. కోటి వరాలు అనే పథకం ద్వారా గౌడ కులస్తులకు భూమి ఇవ్వడం జరిగిందని, వాటికి సంబంధించిన పూర్తి దస్తావేజులు తీసుకొని వారం రోజుల్లోగా ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫీసుకు రావాలని ప్రాథమిక విచారణలో భాగంగానే విచారణ చేస్తున్నామని సంబంధిత భూమిని సొసైటీ వారు అమ్మొచ్చా అమ్మకూడదా అనేది పూర్తి వివరాలు తెలుసుకొని మరికోసారి వివరిస్తామని తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్గా వన్ ఇయర్ పూర్తి చేసుకున్న సందీప్ కుమార్ జా

శుభాకాంక్షలు తెలిపినమార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్



**సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 18 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టి నేటికీ సంవత్సరకాలం సక్సెస్ గా పూర్తి కావడంతో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సందీప్ కుమార్ ఝా కు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్,మండల అధ్యక్షులు సద్ది లక్ష్మా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి షకీల్, డైరెక్టర్ మేండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం కన్న తండ్రినే కడ తేర్చిన కసాయి కొడుకు.

బండరాయితో కొట్టి దారుణ హత్య.



**మహేశ్వరం, జూన్ 18, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
ఆస్తికోసం కన్న తండ్రిని కడ తేర్చిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమామిడి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. సిఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. పులిమామిడి గ్రామానికి చెందిన పసుపుల చిన్న జంగయ్య వయసు 65 సంవత్సరాలు వృత్తి గొర్రెల కాపరి. అతనికి ముగ్గురు కూతుర్లు ఒక కొడుకు సంతానం. జంగయ్యకు అదే ఊరిలో 20 గుంటల వ్యవసాయ భూమి ఉన్నది. ఉన్న అర ఎకరం పొలాన్ని అమ్ముదామని కొడుకు శేఖర్ తండ్రిని పలుమార్లు అడిగాడని తెలిపారు. పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీ పెట్టించిన అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. శేఖర్ భార్య పిల్లలతో కలిసి అదే ఊరిలో వేరే ఇంటిలో అద్దెకు ఉంటున్నాడు. పొలాన్ని అమ్మేందుకు అంగీకరించేందుకు తండ్రి ఒప్పుకోకపోవడంతో కొడుకు శేఖర్ తండ్రి పై కక్ష పెంచుకున్నాడు. అర్ధరాత్రి జంగయ్య తన కొత్త ఇంటి వద్ద పడుకోవడం గమనించి కొడుకు శేఖర్ తండ్రి తలపై బండరాయితో కొట్టి దారుణ హత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కొడుకు శేఖర్ ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## పర్వతగిరి లో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ విజ్ఞేశ్వర కళాక్షేత్రం "కల్చరల్ ఆర్ట్స్ టైం ఫెస్టివల్ "




**సామాజిక తెలంగాణ న్యూస్ పర్వతగిరి.**
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ విజ్ఞేశ్వర కళాక్షేత్రం ఆధ్వర్యంలో "కల్చరల్ ఆర్ట్స్ టైం ఫెస్టివల్ " (150 ) మంది కళాకారులతో భారీ ప్రదర్శనలు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు .తెలంగాణ మట్టి కళలకు పెద్ద పీట భారీ ఎత్తున (150 మంది)కళాకారులతో సాంస్కృతిక ప్రదర్శనలు. అదరగొట్టిన డప్పుల నృత్యాలు,ఒగ్గుడోళ్లు విన్యాసాలు,మహిళల బోనాల కోలాటాలు,చిందు యక్షగానాలు,శారద కళలు .ముందు తరాలకు ఆదర్శంగా అందించాలని కల్చరల్ ఆర్ట్ టైం ఫెస్టివల్ ఓరుగల్లు గడ్డమీద కళాకారుల సాంస్కృతిక వైభవం . కళలకు కళాకారులకు పుట్టినిల్లు ఓరుగల్లు . మంత్రివర్యులు కొండ సురేఖ,శాసన సభ్యులు శ్రీ కె ఆర్ నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలంగాణ కళలని ప్రోత్సహించే భాషా సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు సంచాలకులు డా మామిడి హరికృష్ణ గారికి ధన్యవాదాలు తెలిపిన కార్య నిర్వాహకులు ప్రశాంత్ మరియు సతీష్.

# సిపిఐ జిల్లా మహా సభలను జయప్రదం చేయండి.






-కామ్రేడ్స్ ఆధ్వర్యంలో మహా సభల పోస్టర్ ఆవిష్కరణ.
-పట్టణ కార్యదర్శి కామ్రేడ్ మిట్టపల్లి శ్రీనివాస్.

**సామాజిక తెలంగాణ క్యాతనపల్లి మున్సిపాలిటీ.మంచిర్యాల జిల్లా.**
భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 21,22 వ,తేదీలలో నిర్వహించే సిపిఐ 4వ,జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ కార్యాలయంలో మహా సభల పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి కామ్రేడ్ మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,నూతన బొగ్గు బావులని పునరుద్ధరిస్తూ ఉద్యోగ అవకాశాలను కల్పించాలని, సింగరేణి కార్మికులకు సొంతింటి కలను సాకారం చేయాలని,వర్కర్స్ ఇన్కం టాక్స్ ను యాజమాన్యమే భరించాలని,తదితర అంశాలపై ఈ మహా సభలు చర్చలలో తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ మహా సభలకు ముఖ్య అతిదులుగా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కామ్రేడ్ కొనమనేని సాంబశివరావు,పార్టీ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేని శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతా రామయ్య, లు హాజరవుతారని తెలిపారు.మహా సభ మొదటి రోజు సాయంత్రం బారి ప్రదర్శనతోపాటు బహిరంగ సభను జరుగునని ఈ సభకి ప్రజలు,ప్రజా సంఘాలు, కార్యకర్తలు, యూనియన్ నాయకులు, విద్యార్థి యువజన సంఘం, మహిళాసంఘాలు పెద్ద యెత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నక్కా వెంకటస్వామి,కాదండీ సాంబయ్య, మాదాసు శంకర్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్టాల్ నూతన వెంచర్ లో కృష్ణ వాటర్

-కొబ్బరికాయ కొట్టి నూతన కృష్ణ వాటర్ పైప్ లైన్ ప్రారంభించిన బాబ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత మజీద్ బాబా
-హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు



**భువనగిరి,జూన్ 18సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణంలోని హనుమాపూర్ రోడ్డులో గల బాబా,ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎం,ఏ,మజీద్ బాబా ఆధ్వర్యంలో నూతన వెంచర్ లో,కృష్ణ వాటర్ పైప్ లైన్ పనులను,కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నూతన వెంచర్ లో ప్లాట్లు మరియు,ఇండ్లు కొనుగోలు చేసే కస్టమర్ల కోసం,ప్రత్యేకంగా మంచి నీళ్లు అందించడానికి,కృష్ణ వాటర్ పైప్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.అదే విధంగా గత అనేక సంవత్సరాల నుండి రియల్ స్టేట్ వృత్తి లో పేద బడుగు బలహీన వర్గాల,ప్రజలు కూడా,సొంతం గా ప్లాట్లు,మరియు ఇండ్లు కలిగి ఉండాలని అతి తక్కువ ధరకే హెచ్ ఎం డి ఏ ప్లాట్లు, ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. ప్లాట్లలో పెట్టుబడులు పెడితే,దాని రేట్ రెట్టింపు అవుతుంది.తప్ప తరగదు అని తెలిపారు. నమ్మకం గా మా బాబా,ఇన్ఫ్రా డెవలపర్స్ లో ప్లాట్ లు కొనండి మీ సొంతింటి కలను సాకారం చేసుకోండి.. ప్లాట్ లు మరియు ఇండ్లు కొన్నావారికి ఫుల్ బ్యాంక్ లోన్ వస్తుందని అన్నారు. అలాగే రోజు రోజుకు భూముల ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయని డబ్బులను వృధా చేసుకోకుండా మా బాబా ఇన్ఫ్రా లో పెట్టుబడి పెట్టి ప్లాట్ ను సొంతం చేసుకోవాలని సూచించారు.ప్లాట్ లు కొనే వారికి ఈ ఎం ఐ సదుపాయాలు కూడా ఉంటాయని అన్నారు.యాదాద్రి జిల్లా వ్యాప్తంగా బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో వెంచర్లు చేసి అమ్ముతున్నామని ధనార్జనే ధ్యేయంగా కాకుండా ప్రతి,పేదవాడు,సొంత ప్లాటు,ఇల్లు కలిగి ఉండాలని ఉద్దేశంతో
ప్లాట్లు అమ్ముతున్నామని తెలిపారు.అలాగే మా వెంచర్ లో గేటెడ్ కమ్యూనిటి,ఫుల్ సెక్యూరిటీ, వాటర్,చిన్న పిల్లలు ఆదుకోవడానికి పార్క్,వాకింగ్ ర్యాంప్ ఇలా అనేక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.మీ నమ్మకానికి నాంది బాబా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలపర్స్ భువనగిరి

# అట్టహాసంగా పర్వతగిరి మండల కేంద్రంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం.



**సామాజిక తెలంగాణ న్యూస్ పర్వతగిరి.**
అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయి..ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది...ఇల్లు మంజూరు అయిన వాళ్ళ దసరా నాటికీ గృహ ప్రవేశం చేయాలి. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు గారు అన్నారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పర్వతగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు బట్టలు పెట్టి ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నరు . నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షలు రూపాయలు జమ అవుతాయి. మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత మది అని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పరిపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నం అని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నింటి అనిల్ రావ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జటోత్ శ్రీనివాస్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కూసం రామచందర్ మరియు సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మహిళలు మరియు అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
జూన్ 19,గురువారం 2025

# పేపర్ ప్లేట్ల మహమ్మారి
# వింత రోగాలకు రహదారి

సామాజిక తెలంగాణ న్యూస్ నల్లబెల్లి జూన్ 18



ఒకప్పుడు మన ఇంటి పెరట్లోనో, పల్లెల్లోని పొలాల్లో దొరిచే విస్తరాకుల్లో భోజనం చేయడం ఒక అద్భుతమైన అనుభూతి. ఆహారం మరింత రుచికరంగా అనిపించేది, పైగా ఆరోగ్యం. కానీ, నేడు ఈ సంస్కృతి పూర్తిగా కనుమరుగైంది, ఇప్పుడు ఏ చిన్న వేదుకు జరిగినా, భోజనాలు పెట్టాలన్నా పేపర్ ప్లేట్ ప్లాస్టిక్ గ్లాసులే మనకు శరణ్యం అది కేవలం అలవాటుగా మారిన ఆపద మాత్రమే కాదు, మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని నాశనం చేస్తున్న ఒక మహమ్మారి ఈ పేపర్ ప్లేట్లు నాటి విస్తరాకులు కేవలం ఆహారం తినడానికి మాత్రమే కాదు, వాటిలో ఔషధ గుణాలు కూడా ఉన్నాయని మన పూర్వీకులు నమ్మేవారు. అరటి ఆకుల్లో భోజనం చేయడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుందని, మోదుగ ఆకులు రోగనిరోధక శక్తిని పెంచుతాయని చెప్పేవారు. ఈ ఆకులు సహజంగా ప్రకృతిలో కలిసిపోతాయి, పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించవు.కానీ, పేపర్ ప్లేట్లు,ప్లాస్టిక్ పేపర్లు గ్లాసులు అలా కాదు. వాటి పేరులో "పేపర్' ఉన్నప్పటికీ, అవి పూర్తిగా కాగితంతో తయారవ్వవు. నీటిలో నాన కుండా,జిడ్డుగా కనిపించకుండా చేయడానికి ప్లాస్టిక్ పొరలు, రసాయనాలు, కృత్రిమ రంగులు ఉపయోగిస్తారు. చూడటానికి తెల్లగా, పరిశుభ్రంగా కనిపించినా, అవి నిశ్శబ్దంగా మన ఆరోగ్యాన్ని పాడుచేస్తాయి.వేడి వేడి ఆహారాన్ని ఈ పేపర్ ప్లేట్లలో వడ్డించినప్పుడు, వాటిలోని ప్లాస్టిక్ పొరలు కరిగి, అందులోని సూక్ష్మ ప్లాస్టికు కలశాలు (మైక్రో ప్లాస్టిక్స్) ఆహారంలో కలిసిపోతాయి. మనం ఆ ఆహారం తిన్నప్పుడు, కలశాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి చిన్నవిగా ఉన్నప్పటికీ, కాలక్రమేణా శరీరంలో పేరుకుపోయి, క్యా న్సర్ వంటి అంతుచిక్కని రోగాలకు దారి తీయవచ్చు. జీర్ణ సంబంధిత సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, అలర్జీలు వంటి సమస్యలు కూడా
తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.పిల్లలు ఈ ప్లేట్లలో తిన్నప్పుడు,వారి సున్నితమైన శరీరాలపై మరింత తీవ్రమైన ప్రభావం పడవచ్చు.గ్రామీణ ప్రజల జీవన విధానాలలో రోజురోజుకు మార్పు చెందుతూనే నూతన పద్ధతులు వైపు అడుగులు వేస్తూ వస్తున్న రోజులు ఇవి నాడు పల్లెలు వేసవికాలం సమీపించడమే తరువాయి మన పెద్దలు ఎవుగా పెరిగిన మోదుగు చెట్ల అకులను తెంపుకు వచ్చి ఒక దారంతో ఉండవలె పేర్చి ఎండలో పెట్టేది, ఎండలో వేసిన అకులను తీసి వేప పుల్లలతో ఒకదాని పక్కన మరొక ఆకు పేర్చి విస్తారాకులు ఎంతో ఓర్పుతో కుట్టేది.ఈ కుట్టిన విస్తారాకులకు గ్రామాలలో భలే గిరాకీ ఉండేది.ఇలాంటి గ్రామాలలో యాంత్రికరణ పద్ధతులు అవలంబించడంతో బీడు భూములన్నీ పంట పొలాలుగా మారడం మూలంగా మోదుగు చెట్లు రోజురోజుకు కనిపించకుండా పోతున్నాయి.దింతో నేడు రోజురోజుకు పట్టణీకరణ పెరుగుతుండడంతో ప్రజలు ఆధునిక పోకడలతో కొత్త పుంతలు తొక్కుతున్న మనిషి అలవాటు తో పాటు నిత్యం వాడే వస్తువుల మార్పుతో ప్రాణాంతరమైన వింత రోగాలను కోరి మరి దరికి తెచ్చుకుంటున్నారు.వేడుక ఏదైనా ప్రజలు ఉపయోగించిన పేపర్ ప్లేట్లను ప్లాస్టిక్ గ్లాసులను పారవేయడం వల్ల భారీ పర్యావరణ కాలుష్యం జరుగుతుంది వాటిలోని ప్లాస్టిక్ పొరలు భూమిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుంది. ఇది భూమిని, నీటిని కలుషితం చేయడమే రాకుండా పశువులు వాటిని తిని అనారోగ్యాల బారిన పడేలా చేస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనపై ఉంది.ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్న పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం మనందరి.బాధ్యత అందరు ఆలోచించాల్సిన విషయం మన ఆరోగ్యాన్ని, మన భావితరాల భవిష్యత్తును కాపాడటానికిమనం విస్తరాకుల సంస్కృతిని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఉంది. లేదంటే, మన చేతులతో మనమే మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని నాశనం చేసుకున్న వాళ్లం అవుతాం. చిన్న మార్పులతో పెద్ద ప్రయోజనాలు పొందవచ్చు, వేడుకలు,సాముహిక కార్యక్రమాలలో పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చు.

## ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ :సామాజిక తెలంగాణ,జూన్ 18

చందంపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం చందంపేట మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బుధవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి పెద్ద కొడుకుగా చెబుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే అన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య బాధపడవద్దని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లు లేని పేదలకు గృహ నిర్మాణ కళ నెరవేర్చే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో గొప్పదని ఈ పథకం ద్వారా వేలాది మంది సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నారని ప్రతి లబ్ధిదారుడు తన ఇంటిని సురక్షితంగా భవిష్యత్తును బలపరిచే విధంగా నిర్మించుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పీటీసీలు ఎంపీపీలు సర్పంచులు వార్డు సభ్యులు ఎన్ఎస్యుఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పి యు ఫార్మసీ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు

మహబూబ్నగర్ జూన్ 18: (సామాజిక తెలంగాణ)




పాలమూరు యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్, పీ యూ కి పీసీఐ గుర్తింపు పాలమూరు యూనివర్సిటీలో కాలేజ్ ఆఫ్ ఫార్మాసుటికల్ సైన్సెస్ కి 2025 -26 విద్యా సంవత్సరానికి గాను బి ఫార్మసీ, ఎం ఫార్మసీ కోర్స్ లకు పీసీఐ (ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) గుర్తింపు వచ్చింది. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జీఎన్ శ్రీనివాస్ , రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు , ప్రిన్సిపాల్ డాక్టర్ రవికాంత్ సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్ళు ఇక్కడ ఉన్న సౌకర్యా లను బట్టి గుర్తింపు ఇస్తారని ప్రిన్సిపాల్ డా రవికాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అందుకు అధ్యాపకులు విద్యార్థులు మంచి స్థాయికి వెళ్ళేందుకు కష్టపడి చదువుకొని యూనివర్సిటీకి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

## కాల్వకట్టలకు నిధులు మంజూరు చేసి వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**-కాల్వ కట్టలను పరిశీలించిన సిపిఎం బృందం**

మిర్యాలగూడ ప్రతినిధి//
జూన్ 18:(సామాజిక తెలంగాణ):-





మిర్యాలగూడ నియోజకవర్గ ప్రాంతంలో ఎడమ కాలువల దుస్థితి ఒక్క సారి అధికారులతో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పరిశీలించాలని అన్నారు. కాలువ కట్టలకు లైనింగ్ లేక కోతలకు గురవుతున్నాయి. అనేక చోట్ల బొంగలు పడి గండి పడే ప్రమాదంగా ఉన్నాయి. ఈ వానాకాలం సీజన్ లో నీటిని విడుదల చేస్తే కాల్వ కట్టలు తెగి పంట పొలాలతో పాటు అనేక గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉంది. ఆయకట్టు ప్రాంతానికి చెందిన వారిగా భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న మీరు నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి ఒకసారి కాల్వ కట్టలను పరిశీలించండి.. మరమ్మతులకు నోచుకోక బలహీనంగా ఉన్న కాల్వ కట్టలు మీకు కనబడతాయి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం బృందం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని దొండ వారి గూడెం బ్రిడ్జి మైల్ 41 వద్ద కోతలకు గురవుతున్న కాల్వ కట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు వరకు 179 కిలోమీటర్ల విస్తరించి ఉందని తెలిపారు. గతంలో ఎడమ కాలువ కట్టలకు లైనింగ్ ఏర్పాటు చేశారని అక్కడక్కడ సీసీ లైనింగ్ ఏర్పాటు చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ప్రతి 10 నుంచి 15 కిలోమీటర్ల లోపు అనేక చోట్ల కాల్వ కట్టలు బలహీనంగా ఉండి కోతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ కట్టలు పూర్తిగా తెగిపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రస్తుత వానకాలం సీజన్ రాబోతుందని ఆగస్టులో సాగునీరు విడుదల చేస్తే ఆ వరదలకు కాలువ కట్టలు పూర్తిగా తెగే అవకాశం ఉందని చెప్పారు. దీనివలన పంట పొలాలతో పాటు అనేక గ్రామాలు నీటిలో మునుగుతాయని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద కిష్టాపురం, వజిరాబాద్, ముది మాణిక్యం, ములకల కాలువ, జాన్ పాడ్, మేజర్లు ఉన్నాయని ఎన్నో ఏళ్లుగా మరుమత్తులకు నోచుకోవడం లేదన్నారు. ఇటీవల కాలంలో సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో మిర్యాలగూడలో సమావేశం జరిపిన ఉత్తంకుమార్ రెడ్డి కాల్వకట్టల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇటీవల మిర్యాలగూడలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కాలువలో మరమత్తులకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని కానీ ఇప్పటివరకు నిధులు మంజూరు చేయకపోవడంతో కాలువ కట్టలు దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. సాగునీరు విడుదల చేసేందుకు మరో నెల 15 రోజులు గడువు ఉందని ఆలోపు కాలువ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరీ శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు డా మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు బొగ్గరపు కృష్ణయ్య, రేమిడాల బిక్షం, వలమల్ల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే బాలు నాయక్**



దేవరకొండ :సామాజిక తెలంగాణ,జూన్ 18

కొండ మల్లేపల్లి మండలం కొ లముంతల్ పహాడ్ రైతు వేదిక సమీపంలో నూతనంగా నిర్మించిన కేజీబీవీ పాఠశాల భవనాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ బుధవారం మాట్లాడుతూ విద్యార్థుల వెలుగులు ప్రసాదించే . దేశంలో ఎక్కడా లేనివిధంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థుల ఆలనా పాలన చూస్తున్న ప్రజా ప్రభుత్వమని, 40% డైట్ చార్జీలు 200% కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దనీ ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించడం పై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి సిరాజ్ ఖాన్ వేణుధర్ రెడ్డి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓకు వినతి పత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శులు

సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్ 18

దోమ మండలంలోని పంచాయతీలలో ఉన్న గ్రామాలలో ఎలాంటి పనులు చేయలేమని ఎంపిడిఓ గ్యామాకు పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాన్ని అందజేశారు. ఇన్ని రోజులు తమ సొంత డబ్బులతో గ్రామాలలో వివిధ పనులు చేయించామని ఆ డబ్బులు ఇంక రాలేవని సొంత డబ్బులు పెట్టి పనులు చేయించే స్తోమత మాకు లేదని అన్నారు. పారిశుద్ధ్యం కోసం ట్రాక్టర్లో డీజిల్, మరియు వీది ద్వీపాలు, మంచి నీటి పైప్ లైన్ సరిచేయడం ఇలా అనేక పనులు చేశామని అన్నారు.



సామాజిక తెలంగాణ

జూన్ 19,గురువారం 2025

## ఎంపీ నిధులతో దేవాలయ భూమిలో బోరు పాయింట్ ప్రారంభం



సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 18 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా////

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవాలయ వ్యవసాయ భూమిలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి సహకారంతో బోర్ పాయింట్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రం రెడ్డి మరియు జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి. పట్టణ అధ్యక్షుడు నంది నరేష్ పారిపెల్లి సంజీవ రెడ్డి సద్ది లక్ష్మారెడ్డి చందుపట్ల రాజిరెడ్డి బోమ్మడి స్వామి కిరణ్ నాయక్ పారిపెల్లి రామిరెడ్డి బోలగం శ్రీనివాస్ గౌడ్ వంగల రాజ్ కుమార్ చరణ్ గౌడ్ అంతర్పుల తిరుపతి రాగుల శ్రీనివాస్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ గంట బాలకృష్ణ గౌడ్

తదితరులు పాల్గొన్నారు ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజల కోరిక మేరకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు మండల కేంద్రానికి ఐదు బోర్లు ఇవ్వడం సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## మక్తల్ లో 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి పనులను పర్యవేక్షించిన మంత్రి డా వాకిటి శ్రీహరి





మక్తల్: జూన్ 18 :సామాజిక తెలంగాణ న్యూస్:

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పర్యవేక్షించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ మత్స్య క్రీడలు &% =యువజనుల శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సుమారు 55 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నూతన 150 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి ఆసుపత్రి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా శరవేగంగా పనులు జరగాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ను ఆదేశించిన మంత్రివర్యులు ఇట్టి కార్యక్రమంలో మంత్రి గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్ లక్ష్మారెడ్డి కోళ్ల వెంకటేష్ గడ్డంపల్లి హనుమంతు ఆనంద్ గౌడ్ రాయ్ కోడ్ ఆనంద్ లక్ష్మణ్ వెంకటేష్ శ్రీనివాస్ వాకిటి శ్యామ్ గద్వాల్ రవి నాగరాజు కల్లూరి గోవర్ధన్ నీలప్ప ముదిరాజ్ శివరాంరెడ్డి దండు రాము తదితరులు పాల్గొన్నారు

## సిద్ధార్థ హైస్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ...**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ జూన్ 18 :

వికారాబాద్ జిల్లా కేంద్రం లోని సిద్ధార్థ్ హైస్కూల్ లో చట్ట విరుద్ధంగా ఇష్టారాజ్యంగా విద్యార్థులకు స్కూల్ స్టేషనరీని అమ్ముతున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో అమ్ముతున్న బుక్స్,బట్టలు స్టేషనరీని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ, విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించి, తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సిద్ధార్థ్ స్కూల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే వికారాబాద్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్న పాటశాల పై జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని వాటి అనుమతులను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు, రవి, మున్నా, ఇస్మాల్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్**
**-జగిత్యాలలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మహాసభ**
**-టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**





జగిత్యాల జిల్లా బ్యూరో (సామాజిక తెలంగాణ న్యూస్)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారని తెలిపారు. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. జగిత్యాలలో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు.జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలని జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్ అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ జ్యోతి అన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగినది.ఈ మహాసభలో పలువురు సీనియర్ జర్నలిస్టులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు.

**-టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక :**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా మహాసభ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ద్యావర సంజీవ రాజు (సూర్య స్టాఫ్ రిపోర్టర్), కార్యదర్శిగా మేన్నేని రవీందర్రావు (మనం స్టాఫ్ రిపోర్టర్), కోశాధికారిగా ఎం. శ్రీనివాసరావు (నినాదం), ఉపాధ్యక్షులుగా రాగం రమేష్ (నేటి కీసరి స్టాఫ్ రిపోర్టర్), పిప్పరి శ్రీనివాస్ (9 న్యూస్ ), ఉత్తమ్ మహేష్ (సూర్య), కాసం శ్రీనివాస్ రెడ్డి (ప్రజా క్రాంతి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆముద లింగారెడ్డి (పృథ్వీ న్యూస్), సంయుక్త కార్యదర్శిలుగా బెజ్జారపు అన్వేష్ (ఆంధ్రప్రభ మెట్పల్లి), దూడ జీవన్ (దిశ), ముత్తినేని శ్రీనివాస్ (ఆదాబ్ హైదరాబాద్), అనంతుల కాంతారావు (తెలంగాణ శక్తి), కార్యవర్గ సభ్యులుగా వేముల కృష్ణ కుమార్ (అన్వేషణ), చింత గంగాధర్ (మెట్రో ఈవినింగ్), మాకు రాజలింగం (నేటి కేసరి), చింత రోజా (చట్టం), బోర గళ్ళ లావణ్య (ప్రజా పక్షం), ముల్క రాజేశం (నేటి వార్త), మహమ్మద్ కిజర్ (ఆంధ్రప్రభ కోరుట్ల), కొప్పుల శ్రీధర్(క్రైమ్ న్యూస్), భూమి వేణుమాధవ్ (ప్రజా సాక్షి), ఎండి ఆజం (ప్రజా తెలంగాణ), గొపడి నరేంద్ర రావు (ప్రజా సాక్షి), సిరిపురం శ్రీనివాస్ (పృథ్వి న్యూస్), ఎర్రం చందన్ కుమార్ (స్టార్ నైన్ న్యూస్), అట్ల నగేష్ (ప్రజా జ్యోతి), గుగ్గిల సత్యనారాయణ (మెట్రో ఈవినింగ్), ఎస్. ప్రవీణ్ కుమార్ (నేటి ఉదయం), జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నల్లాల జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బలిజ రాజారెడ్డి (కోరుట్ల), అన్నం కిషన్ రెడ్డి (జగిత్యాల), రేణికుంట శ్రీనివాస్ (జగిత్యాల) తదితరులు ఎన్నికయ్యారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం

**-అమృత స్కీం ద్వారా పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించిన.... ఎమ్మెల్యే బిఎల్ఆర్**
**-వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ, వాటర్ సప్లయ్ పనులను స్పీడప్ చేసి త్వరగా కంప్లీట్ చేయాలని.. ఎమ్మెల్యే**





మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 18:(సామాజిక తెలంగాణ):-

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అమృత స్కీం ద్వారా పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పట్టణంలో నీటి నిల్వ, కాలువలలో జమయ్యే చెత్త లాంటి వ్యర్థ పదార్థాలతో కూడిన సమస్యల నివారణకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ కీలకమైందని తెలిపారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత,వేగం, నాణ్యత ఉండాలన్నారు. అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో ముందు చూపు లేకుండా రహదారి మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హెూల్ మూతలను మూసేస్తూ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో మ్యాన్ హెూల్స్ ఎక్కడున్నాయో తెలియక కాస్తంత చిన్న వర్షానికే డ్రైనేజీలు పుడుకుపోయి మురుగు నీరు అంత రోడ్లపై పారుతుంది అన్నారు. ఈ విషయాన్ని నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నర్వ మండలంలోని పలు ప్రభుత్వ అభివృద్ధి పథకాలను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న

**-రాష్ట్ర మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి**



మక్తల్ :జూన్ 18: సామాజిక తెలంగాణ న్యూస్:

మక్తల్ నియోజకవర్గం లోని నర్వ మండలానికి నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నర్వ మండలానికి మెదటిసారి విచ్చేస్తున్న సందర్భంగా ఉదయం 9:00గంటలకు. నర్వ బయటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమం అనంతరం ఆంజనేయస్వామి టెంపుల్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు బారీ ర్యాలీ 9:30 ఇందిరమ్మ ఇళ్ళ ప్రోసిడింగ్స్ కాపీలను లబ్ధిదారులకు పంపిణీ స్థలం: ఎంపీడీవో కార్యాలయం నర్వ తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక పాడిపరిశ్రమాబివృద్ధి మత్స్య క్రీడలు యువజన సర్వీసుల శాఖమంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పేదోడి సోంతింటి కలను నెరవేర్చడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ కాపీలను మరియు కళ్యాణలక్ష్మి / షాదీముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరుగుతుంది జిల్లా కాంగ్రెస్ నాయకులు నర్వ మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ కిసాన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని మనవి మీ బీసం చెన్నయ్య సాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్వ మండలం

Printed published owned by podila Venkata Ramana printed at Kiran printers HN.2-27/p-83/82 published from podila publications HNo.2-27/p-83/82 editor p. Venkataramana rni no APTEL/2011/39851 mobile number no 9133399979/7330899979 email: samajika news 10@gmail.com www. Samajika Telangana daily.in